Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699


# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU


ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 218 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

బుధవారం, 8 - 4 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా రాయలసీమ

**- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ట్రాన్స్‌మిషన్ లైన్స్ - ఏపీలో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల తయారీపై ప్రత్యేక దృష్టి - వ్యవసాయ వ్యర్థాల సద్వినియోగం జరిగేలా యూనిట్ల ఏర్పాటు - ఆధునిక భద్రతా ప్రమాణాలతో పారిశ్రామిక ప్రాజెక్టులు - ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 16వ ఎస్ఐపీబీ సమావేశం - రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపిన 16వ ఎస్ఐపీబీ - ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా 1,11,278 మందికి ఉద్యోగ అవకాశాలు - అమరావతి క్వాంటం వ్యాలీలో 3 సంస్థల ఏర్పాటుకు ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్**



**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పత్తి చేసే పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకునేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లో సౌరవిద్యుత్ ప్రాజెక్టులను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి పునరుద్పాదక విద్యుత్‌ను తయారు చేసుకునేందుకు వీలుందని ఆయన సూచించారు. దీనికి అనుగుణంగా ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఉత్పాదనకు అనుగుణంగా భవిష్యత్తులో ఆ విద్యుత్‌ను ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసేలా ట్రాన్స్ మిషన్ లైన్లను కూడా సిద్ధం చేసుకోవాలని సీఎం సూచించారు. సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 16వ ఎస్ఐపీబీ సమావేశం రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడి ప్రతిపాదనలకు ఆమోదం తెలియచేసింది. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, కె.అచ్చెన్నాయుడు, పి.నారాయణ, కందుల దుర్గేష్, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్ధన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్, సీఎస్ జి.సాయి ప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. పరిశ్రమలు, విద్యుత్, ఐటీ, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో రూ. 39,436.84 కోట్ల విలువైన ప్రతిపాదనలకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల బోర్డు ఆమోదం తెలియచేసింది. 31 ప్రాజెక్టుల ద్వారా 1,11,278 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లో సౌర విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్థ్యానికి అనుగుణంగా పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. పస్తుతం రాష్ట్రంలో 325 గిగావాట్ల సౌరవిద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఉత్పత్తి అయిన విద్యుత్‌ను స్టేట్ గ్రిడ్, సెంట్రల్ గ్రిడ్‌కు కనెక్టు చేసేలా చూడాలని మంత్రి లోకేష్ సూచనలు చేశారు. దీనిపై స్పందించిన సీఎం సమీప భవిష్యత్తులో ఉత్పత్తి అయిన విద్యుత్‌ను ఇతర రాష్ట్రాలకు కూడా సరఫరా చేసేలా ట్రాన్స్ మిషన్ లైన్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రాజస్థాన్ లో సౌర విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్నా పూర్తి స్థాయిలో వినియోగించుకోలేని పరిస్థితి ఉందని.. ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో కంజ్యూమర్ ప్రాడెక్ట్స్ తయారీలో ఏపీ కీలకంగా మారాలని ముఖ్యమంత్రి సూచించారు. శ్రీసిటీ, కొప్పర్తి, అనంతపూర్‌లలో ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్ పరిశ్రమలు ఏర్పాటు అయ్యేలా పెట్టుబడుల్ని ఆకర్షించాలన్నారు. రాష్ట్రంలో జీసీసీల ఏర్పాటుపై కూడా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ఏపీ జీసీసీలకు కేంద్రంగా మారాలన్నారు. వ్యవసాయం, ఉద్యాన, ఆక్వా కల్చర్ రంగాల్లో వస్తున్న వ్యర్థాలను సద్వినియోగం చేసుకునేలా ప్రాజెక్టులను ఆహ్వానించాలని సీఎం స్పష్టం చేశారు. ఈ రంగాల్లో కాలుష్య కారకాలు లేకుండా ఇథనాల్ తరహా బై ప్రాడెక్టులు వచ్చేలా చూడాలని దీనికి సంబంధించిన అంశాలపై అధ్యయనం చేయాలన్నారు. దీనిపై కేంద్రం నుంచి సహకారం కూడా తీసుకోవాలని సూచించారు.

**పారిశ్రామిక ప్రాజెక్టుల్లో ఆధునిక భద్రతా ప్రమాణాలు**

రాష్ట్రంలో వివిధ పెట్టుబడి (మిగతా 2వ పేజీలో)

## అగ్నిమాపక శాఖ నూతన వాహనాలు, పరికరాలను ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు





**అమరావతి, (రాజధాని వార్తలు):** అమరావతి పరేడ్ గ్రౌండ్ నుంచి నూతన వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన సీఎం. రూ. 252.93 కోట్లతో అగ్నిమాపక శాఖ ఆధునీకరణ. ఇందులో భాగంగా రూ.33.25 కోట్ల విలువైన వాహనాలు, వివిధ పరికరాలు అందుబాటులోకి తీసుకువచ్చిన ప్రభుత్వం. రూ.18 కోట్ల వ్యయంతో తొలిదశలో 25 అధునాతన అగ్నిమాపక శకటాలు కొనుగోలు చేసిన ప్రభుత్వం. రూ.10 కోట్ల వ్యయంతో హై ప్రెషర్ పంప్‌లు కలిగిన 40 క్విక్ రెస్పాన్స్ వాహనాలను, రూ. 2.49 కోట్లతో 50 ఇన్ ఫ్లేటబుల్ రబ్బర్ బోట్లు, రూ.2.08 కోట్లతో 30 బీఏ సెట్ కంప్రెసర్లను కొనుగోలు చేసిన ప్రభుత్వం. పరికరాలు, వాహనాలను గురించి ముఖ్యమంత్రికి వివరించిన అధికారులు. కేంద్ర నిధులను సమర్థంగా వినియోగించుకున్న అధికారులను అభినందించిన సీఎం. ప్రజల ప్రాణాలు కాపాడడానికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలన్న సీఎం. రాజధానితో పాటు ఇప్పుడు ప్రధాన నగరాల్లో హై రైజ్డ్ బిల్డింగ్‌లు నిర్మాణం అవుతున్నాయని..వాటికి అనుగుణంగా అగ్నిమాపక శాఖ అన్ని విధాలా ఆధునిక పరికరాలు సమకూర్చుకోవాలన్న సీఎం. గతంలో అగ్నిమాపక విభాగంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేవాళ్లమని...ఇప్పుడు మళ్లీ ఆ స్థాయికి రావాలన్న ముఖ్యమంత్రి. విపత్తుల సమయంలో పొరుగు రాష్ట్రాలకు సహాయం చేసిన చరిత్ర ఉందన్న సీఎం చంద్రబాబు. అన్ని సవాళ్ళను అధిగమించి...కేంద్ర పథకాలను, రాష్ట్ర ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకుని బలోపేతం అవ్వాలన్న ముఖ్యమంత్రి. ఈ కార్యక్రమంలో మంత్రి అనిత, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, అగ్నిమాపక శాఖ డీజీ పీవీ రమణ, హోంశాఖ ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజిత్, పలువురు పోలీస్ అధికారులు తదిరులు పాల్గొన్నారు.

## అమరావతిలో ఎన్ఎఫ్‌డీబీ ప్రాంతీయ కార్యాలయానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్

**- మత్స్యరంగానికి నూతన దిశ, మత్స్యకారులకు విస్తృత ప్రయోజనాలు : మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి**




**అమరావతి, (రాజధాని వార్తలు):** అమరావతిలో నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డు ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాయబట్టే ఎన్ఎఫ్‌డీబీ ఏర్పాటుకు కేంద్రం ముందుకు వచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో ప్రముఖ ఆక్వాకల్చర్ రాష్ట్రంగా ఉండటంతో అమరావతిలో పూర్తి స్థాయి ప్రాంతీయ కేంద్రం ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటుకు అవసరమైన భూమి, ప్రాథమిక మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం అందించాలని కేంద్ర మత్స్య శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ లేఖ ద్వారా తెలియజేశారని మంత్రి వెల్లడించారు. దేశంలో ఆక్వాకల్చర్ రంగంలో అగ్రగామి రాష్ట్రంగా నిలిచిన ఆంధ్రప్రదేశ్‌కు ఇది కీలక ముందడుగు అని, రాష్ట్ర మత్స్యరంగ అభివృద్ధికి ప్రధాన కేంద్రంగా మారనుందని తెలిపారు. మత్స్యకారులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన సాగు పద్ధతులు, నాణ్యమైన విత్తనాలు, ఫీడ్ మేనేజ్‌మెంట్, వ్యాధి నియంత్రణపై శిక్షణలు స్థానికంగా అందుబాటులోకి రానున్నాయి. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఆర్థిక సహాయం వేగవంతంగా చేరేలా సహకరిస్తుంది. ప్రాసెసింగ్, నిల్వ, రవాణా, ఎగుమతుల రంగాల్లో సాంకేతిక మద్దతు లభించడం ద్వారా మత్స్య ఉత్పత్తుల నాణ్యత మెరుగుపడుతుంది. మార్కెటింగ్ అవకాశాలు విస్తరించడంతో దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం బలపడుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగి, యువతకు కొత్త ఉపాధి మార్గాలు అందుబాటులోకి వస్తాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

## జల సంరక్షణకు కట్టుబడి పని చేద్దాం

**- జల్ జీవన్ మిషన్ 2.0లో జల సంరక్షణకు ప్రాధాన్యం - ప్రజల్లోనూ చైతన్యం కలిగించాలి - 100 రోజుల స్పెషల్ డ్రైవ్‌కు శ్రీకారం - భవిష్యత్తు తరాల కోసం నీటిని కాపాడుకోవడం తప్పనిసరి - 'గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థలో జలవనరుల స్థిరత్వం' వర్క్‌షాపు ప్రారంభించి, ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్**






**అమరావతి, (రాజధాని వార్తలు):** 'జలమే జీవం... జీవమే జల సంరక్షణకు మూలం అనే చైతన్యం ప్రతి ఒక్కరిలో రావాలి. సాధారణ ప్రజలు ఇళ్లలో వాడే నీటిని తిరిగి భూమిలోకి పంపే చర్యలు నుంచి వాగులు, వంకలు, నదుల ద్వారా వృథాగా సముద్రంలో కలుస్తున్న నీటిని కాపాడుకునే వరకు ఈ చైతన్యం అందరిలో వెల్లివిరియాల'ని ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు. భూమి మీద మనిషికి అవసరం అయ్యే నీటి శాతం చాలా తక్కువగా ఉంది.. దాన్ని జాగ్రత్తగా కాపాడుకోకపోతే భవిష్యత్తు తరాలకు తీరని అన్యాయం చేసినట్లేనని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల పరిధిలో గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థలో జలవనరుల స్థిరత్వంపై ఒక రోజు వర్క్ షాపు కానూరులోని ఏపీఎస్ఐఆర్డీ భవన్‌లో మంగళవారం ఉదయం మొదలైంది.

**గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థకు ఎన్నో అవరోధాలు**

ప్రతి కుటుంబానికీ తగినంత తాగునీరు అందించాలనే ఆశయానికి క్షేత్రస్థాయిలో ఎన్నో అవరోధాలు ఉన్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తగినంతగా – ఉపరితలంలో లభించే నీరు లభ్యత లేకపోవడం, భూగర్భ జలాలు అడుగంటిపోవడం కీలకమైన సమస్యలుగా ఉన్నాయి. లభ్యతగా ఉన్న నీరు కూడా ఎక్కువగా కాలుష్యం బారిన పడుతోంది. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరి శిఖర గ్రామాల్లో వేసవిలో నీటి సమస్యను తీర్చేందుకు వాటర్ షెడ్ల పునరుద్ధరణకు ప్రణాళికలు వేస్తున్నాం. మారుతున్న సాంకేతికను ఎప్పటికప్పుడు వినియోగించుకొని నీటి కొరత తీర్చేందుకు, నీటి సంరక్షణ చర్యలు చేపట్టేందుకు యంత్రాంగాన్ని సిద్ధం చేస్తున్నాం. ముఖ్యంగా నీటి సంరక్షణ చర్యల్లో ప్రజల భాగస్వామ్యం అవసరం.

**నీటి సంరక్షణకు ప్రాధాన్యం**

ప్రతి కుటుంబానికి తగినంత తాగునీరు అందించాలనే బృహత్ సంకల్పంతో జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని మొదలుపెట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశయానికి అనుగుణంగా ముందుకు వెళ్తాం.

కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్గదర్శకంలో నీటి పొదుపు చర్యలు తీసుకుంటాం. జల్ జీవన్ మిషన్ 2.0 కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తాం. నీటిని జాగ్రత్తగా వినియోగించుకునేలా, వృథా నీటిని పునర్వినియోగించుకునేలా ప్రజల్లో అవగాహన తీసుకురావడం ప్రధానం.

**100 రోజుల ప్రణాళికకు శ్రీకారం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "100 రోజుల నీటి వినియోగ డ్రైవ్" అనే కార్యక్రమాన్ని ఈ ఏప్రిల్ 6వ తేదీ నుంచి జూలై 14వ తేదీ వరకు చేపట్టింది. దీనిలో ప్రజల్లో చైతన్యం కలిగించి భూగర్భ జలాల పెంపుదల, నీటి వృథాను అడ్డుకోవడం, నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవడం, వర్షపు నీటిని ఒడిసి పట్టడం వంటి చర్యలను తీసుకుంది. ప్రకృతిలో మన జీవనం.. జీవితం ముడిపడి ఉందనేది భారతీయ సంస్కృతికి మూలం. ప్రకృతిని కాపాడుకుంటే, ప్రకృతి మనకు మంచి చేస్తుంది. జీవితాన్ని, ప్రకృతిని సమతుల్యం చేసుకుంటేనే భవిష్యత్తు అనేది ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. ప్రకృతి ఇచ్చిన నీటి వనరులను ఉపయోగించుకోవడంలో జాగ్రత్త వహించాలి" అన్నారు. ఈ వర్క్ షాపులో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ డా.పి కృష్ణయ్య ఏపీ ఎస్ఐఆర్డీ కమిషనర్ ముత్యాల రాజు అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయాల ఎదుట నిరసనలు చేపడతాం: బొత్స సత్యనారాయణ

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీ వేమూరి రాధాకృష్ణ వ్యాఖ్యలను తాము ఖండిస్తున్నామని ఏపీ శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఎవరైనా విమర్శ చేస్తే విధాన పరంగా ఉండాలన్నారు. రేపు (బుధవారం) ఏపీలోని అన్ని జిల్లాల్లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమం చేపడతామని స్పష్టం చేశారు. మంగళవారం విశాఖపట్నంలోని వైసీపీ కార్యాలయంలో బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు కలిపి మావిగాన్ అని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పారని అన్నారు. రాజధాని పరిధిలో వీటిని తీసుకురమ్మని తాము అంటున్నామని.. ఇందులో తప్పు ఏం ఉందని చెప్పారు. తమ నాయకుడు అభిప్రాయాన్ని తాము గౌరవిస్తున్నామన్నారు. అమరావతికి తాము వ్యతిరేకం కాదని... అక్కడ దోపిడీకి మాత్రమే తాము వ్యతిరేకమని చెప్పుకొచ్చారు. కూటమి కృషితోనే భోగాపురం వచ్చిందని ఒప్పు కొంటున్నానని అన్నారు. తాము ఈ ఎయిర్‌పోర్టుకి అన్ని అనుమతులు తెచ్చామని..కానీ ఇప్పుడు ఎయిర్‌పోర్ట్‌కి దారి లేదని ప్రస్తావించారు. అందుకే తాము భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కి దారేదని అడుగుతున్నామన్నారు. రుషికొండ భవనాలు తమ కోసం ఉంచుతున్నారేమోనని అన్నారు. ఏపీలో పరిస్థితులు ఘోరంగా ఉన్నాయని చెప్పారు. మహిళలు రోజుకోకరు హత్యకు గురవుతున్నారని, వారిపై అత్యాచా రాలు జరుగుతున్నాయని బొత్స ఆరోపించారు.

# సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా రాయలసీమ

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపాదనతో వస్తున్న పరిశ్రమల్లో ఆధునిక భద్రతా ప్రమాణాలను ఏర్పాటు చేసుకోవటంపై కూడా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్తులో ఉత్పన్నమయ్యే ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోనేలా ఈ సేఫ్టీ స్టాండర్డ్స్‌ను నిర్దేశించాలన్నారు. ఫార్మా, స్టీల్, గ్రీన్ ఎనర్జీ, బీఈ ఎస్ లాంటి ప్రాజెక్టులు ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో భద్రతా ప్రమాణాలపై ప్రత్యేకంగా ఓ ఎస్ఓపీని సిద్ధం చేయాలని సూచిం చారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ నిబంధనలకు అనుగుణంగా ఈ భద్రతా ప్రమాణాలను పారిశ్రామిక యూనిట్లు కలిగి ఉండాలని తేల్చి చెప్పారు. ఇటీవల రాష్ట్రంలోని బాణా సంచా తయారీ యూనిట్లలో జరిగిన ప్రమాదాల నేపథ్యంలో ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. బాణాసంచా తయారీ యూనిట్లు, మిల్క్ డెయిరీలు లాంటి అంశాల్లో ఉల్లంఘనలు లేకుండా ప్రామాణిక విధానాలు జారీ చేయాలని సూచించారు. నిర్దేశిత ప్రమాణాలను పాటించే విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అమరావతి క్వాంటం టవర్స్ ను త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. భూములు కేటాయించిన పర్యాటక ప్రాజెక్టులు నిర్దేశిత గడువులోగా కార్యకలాపాలు ప్రారంభించేలా చూడాలని.. ఈ విషయంలో ఎలాంటి మినహాయింపు లేదన్నారు.

**వేగంగా ప్రాజెక్టులు గ్రౌండింగ్**

రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో ఆమోదం పొందిన ప్రాజెక్టులు త్వరితగతిన ప్రారంభం అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. వీటితో పాటు భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాలు కూడా సాకారమయ్యేలా చర్యలు చేపట్టాలని ప్రత్యేకించి ఆయా ప్రభుత్వ శాఖలు వీటిపై దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఆయా ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేలా చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. భారీ ప్రాజెక్టులపై ప్రతీ ఎస్ఐపీబీ సమావేశంలోనూ సమీక్షిద్దామని సీఎం స్పష్టం చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉత్పత్తి సామర్థ్యం పెరగాలన్నారు. పామాయిల్, కోకో లాంటి ఉద్యాన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేలా చూడాలని సీఎం సూచించారు. ఉద్యాన ఉత్పత్తులు 200 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 400 లక్షల మెట్రిక్ టన్నులకు పెరగాలని అన్నారు. దీనికి తగినట్టుగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు కూడా పెరిగితే రైతులకు ప్రయోజనం చేకూరుతుందని స్పష్టం చేశారు. ప్రాడెక్టు పర్ఫెక్షన్ పై కూడా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంఎస్ఎంఈ పార్కుల్లో పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటు వేగంగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు అవుతున్న ప్రాజెక్టులు, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన వివరాలను వెబ్ సైట్‌లో పొందుపరచాలని సీఎం సూచించారు. తాజాగా 16వ ఎస్ఐపీబీ సమావేశం ఆమోదించిన పెట్టుబడులతో కలిపి రాష్ట్రంలో గడచిన 22 నెలల్లో ఇప్పటి వరకు 264 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా రూ.9.36 లక్షల కోట్ల పెట్టుబడులు, 9.60 లక్షల మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సు ద్వారా 538 ఎంఓయూలకు గానూ రూ.11.38 లక్షల పెట్టుబడులు, 13.95 లక్షల మందికి ఉద్యోగాలు రానున్నాయి. మొత్తంగా 802 ప్రాజెక్టుల ద్వారా రూ.20.74 లక్షల కోట్ల పెట్టుబడులు, 23.55 లక్షల ఉద్యోగాల కల్పన జరుగనుంది.

**16వ ఎస్ఐపీబీలో ఆమోదం పొందిన పెట్టుబడులు :**

మొత్తం ప్రాజెక్టులు: 31, మొత్తం పెట్టుబడి విలువ: రూ. 39,436.84 కోట్లు, మొత్తం ఉద్యోగాలు: 1,11,278.

విద్యుత్ రంగం : మొత్తం 8 పెట్టుబడులు - రూ.12,552 కోట్ల పెట్టుబడులు, 69,070 ఉద్యోగాలు. క్లీన్ రెన్యువబుల్ ఎనర్జీ హైబ్రిడ్ సిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ - కడప, అనంతపురం జిల్లాలు - రూ.1,391 కోట్ల పెట్టుబడి - 190 ఉద్యోగాలు. క్లీన్ రెన్యువబుల్ ఎనర్జీ హైబ్రిడ్ సిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ - కడప జిల్లా - రూ.1,391 కోట్ల పెట్టుబడి - 190 ఉద్యోగాలు. ఎస్సార్ రెన్యువబుల్స్ సోలార్ టు లిమిటెడ్ - కర్నూలు జిల్లా - రూ.1,327 కోట్ల పెట్టుబడి - 1,035 ఉద్యోగాలు. ఎస్సార్ రెన్యువబుల్స్ హైబ్రిడ్ వన్ లిమిటెడ్ - కర్నూలు జిల్లా - రూ.2,714 కోట్ల పెట్టుబడి - 1,240 ఉద్యోగాలు. ఎస్సార్ రెన్యువబుల్స్ హైబ్రిడ్ వన్ లిమిటెడ్ - అనంతపురం జిల్లా - రూ.1,714 కోట్ల పెట్టుబడి - 220 ఉద్యోగాలు. పేస్ డిజిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ - కడప జిల్లా - రూ.745 కోట్ల పెట్టుబడి - 345 ఉద్యోగాలు. ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ - పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ఏలూరు, విజయనగరం జిల్లాలు - రూ.3,200 కోట్ల పెట్టుబడి - 65,000 ఉద్యోగాలు. హెచ్‌హెచ్‌పీ ఎయిట్ ప్రైవేట్ లిమిటెడ్ - తిరుపతి జిల్లా - రూ.70 కోట్ల పెట్టుబడి - 850 ఉద్యోగాలు.

ఐటీ, ఈ అండ్ సీ : మొత్తం 11 పెట్టుబడులు - రూ. 18,210.36 కోట్ల పెట్టుబడులు, 36,411 ఉద్యోగాలు. ఇన్ఫోసిస్ లిమిటెడ్ - యండాడ, విశాఖపట్నం - రూ.750 కోట్ల పెట్టుబడి - 7,000 ఉద్యోగాలు. క్రెడెన్స్ రియాలిటీ - తాళ్లవలస, విశాఖపట్నం -- రూ.386.88 కోట్ల పెట్టుబడి - - 6,500 ఉద్యోగాలు. ఫ్యూజీ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ - కాపులుప్పాడ, విశాఖపట్నం - రూ.425 కోట్ల పెట్టుబడి - 2,500 ఉద్యోగాలు. శ్రీటెక్ డేటా లిమిటెడ్ - కాపులుప్పాడ, విశాఖపట్నం - రూ.1,800 కోట్ల పెట్టుబడి. పీజీ టెక్నోప్లాస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ - శ్రీసిటీ, తిరుపతి జిల్లా - రూ.1,305 కోట్ల పెట్టుబడి, 2,910 ఉద్యోగాలు. ఎన్‌పీఎస్‌పీఎల్ స్పెషాలిటీ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ - కుప్పం, చిత్తూరు జిల్లా - రూ.2,550 కోట్ల పెట్టుబడి - 400 ఉద్యోగాలు. ఐస్ప్రౌట్ బిజినెస్ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్ - విశాఖపట్నం - రూ.626.90 కోట్లు పెట్టుబడి - 12,500 ఉద్యోగాలు. ఆర్ఆర్‌పీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ - శ్రీ సత్య సాయి జిల్లా - రూ.10,239.78 కోట్ల పెట్టుబడులు - 3,017 ఉద్యోగాలు. సీ డాక్ - అమరావతి క్వాంటం వ్యాలీ - రూ.17 కోట్ల పెట్టుబడి - 12 ఉద్యోగాలు. పీక్యూ స్టేషన్ ప్రైవేట్ లిమిటెడ్ - అమరావతి క్వాంటం వ్యాలీ - రూ.1.8 కోట్ల పెట్టుబడి - 20 ఉద్యోగాలు. క్వాంటం ఏఐ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ - అమరావతి క్వాంటం వ్యాలీ - రూ.108 కోట్ల పెట్టుబడి - 1,552 ఉద్యోగాలు.

పర్యాటక రంగం : మొత్తం 2 పెట్టుబడులు - రూ.200.15 కోట్ల పెట్టుబడులు, 270 ఉద్యోగాలు. సన్ రే గ్రీన్ స్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ - విజయనగరం - రూ.117.66 కోట్ల పెట్టుబడి - 150 ఉద్యోగాలు. రవిప్రియ హాస్పిటాలిటీస్ ఎల్ఎల్‌పీ - ఒంగోలు - రూ.82.49 కోట్ల పెట్టుబడి - 120 ఉద్యోగాలు.

ఫుడ్ ప్రాసెసింగ్ : మొత్తం 2 పెట్టుబడులు - రూ.1,222.73 కోట్ల పెట్టుబడులు, 550 ఉద్యోగాలు. ఇండస్ కాఫీ ప్రైవేట్ లిమిటెడ్ - తిరుపతి - రూ.233.73 కోట్ల పెట్టుబడి - 100 ఉద్యోగాలు. రెడ్ బెర్రీ ఫుడ్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ - చిత్తూరు - రూ.989 కోట్ల పెట్టుబడి - 450 ఉద్యోగాలు.

ఇండస్ట్రీస్, కామర్స్ : మొత్తం 8 పెట్టుబడులు - రూ.7,251.6 కోట్ల పెట్టుబడులు, 4,977 ఉద్యోగాలు. మెట్రో డెకరేటివ్ లిమిటెడ్ - నాయుడుపేట - రూ.1,032 కోట్ల పెట్టుబడి - 400 ఉద్యోగాలు. ఆర్సెల్లార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ పెల్లెట్ ప్లాంట్ 3 - విశాఖపట్నం - రూ.1,400 కోట్ల పెట్టుబడి - 250 ఉద్యోగాలు. శ్యామ్ మెటాలిక్స్ అండ్ ఎనర్జీ లిమిటెడ్ - ఎస్పీఎస్సార్ నెల్లూరు - రూ.3,678 కోట్ల పెట్టుబడి - 3,200 ఉద్యోగాలు. బాల్ బెవరేజెస్ ప్యాకేజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ - శ్రీసిటీ - రూ.633 కోట్ల పెట్టుబడి - 117 ఉద్యోగాలు. సాన్సో ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ - ఏలూరు - రూ.80 కోట్ల పెట్టుబడి - 210 ఉద్యోగాలు. ఆర్ఎస్‌బీ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్ - శ్రీసిటీ - రూ.143.99 కోట్ల పెట్టుబడి - 350 ఉద్యోగాలు. వెంకటేశ్వర పేపర్ ప్రోడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ - కృష్ణా - రూ.63.61 కోట్ల పెట్టుబడి - 100 ఉద్యోగాలు. అనాడ్రోన్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ - ఎస్పీఎస్సార్ నెల్లూరు - రూ.221 కోట్ల పెట్టుబడి - 350 ఉద్యోగాలు.

# నీటి సంరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలి

**- గంగవరం క్రాస్ రోడ్డు సదరన్ ఛానల్ వద్ద సాగు నీటి కాలువల నిర్వహణ మరియు నీటి పొదుపుపై అవగాహన సభ - నీటి భద్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు ప్రతి రైతు భాగస్వామి కావాలి - విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని చాలా సాగునీటి కాలువలలో పూడిక తీశాం - పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి**









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత 100 రోజుల ప్రత్యేక కార్యక్రమం కోవూరు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కోవూరు మండలం గంగవరం క్రాస్ రోడ్డు సదరన్ ఛానల్ వద్ద సాగునీటి సంఘాల నేతలు మరియు రైతులతో ర్యాలీ అనంతరం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 6 నుండి జులై 5 2026 వరకు 4 దశల్లో సాగే 100 రోజుల కార్యక్రమంలో ప్రధానంగా శిథిలావస్థకు చేరిన చెరువులను బాగు చేయడం. చెరువు కట్టలు తెగకుండా పటిష్టమైన చర్యలు చేపడతామన్నారు. సాగు నీటి కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించి నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చేయడం ద్వారా సాగునీటి సరఫరాలో జరిగే వృధాను అరికట్టి చివరి ఆయకట్టు రైతుకు కూడా నీరు అందచేయవచ్చన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరియు ఎఫ్ డి ఆర్ నిధులతో ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని చాలా సాగునీటి కాలువలలో పూడిక తీయడం జరిగిందన్నారు. అనంతరం ఇరిగేషన్ శాఖ అధికారులు మాట్లాడుతూ వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా భూగర్భ జలమట్టాన్ని పెంచే కార్యక్రమాలు చేపట్టాలని రైతులకు సూచించారు. నీటి భద్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని ప్రతి రైతు మరియు సాగునీటి సంఘాల ప్రాథమిక బాధ్యతగా స్వీకరించాలని కోరారు. సాగు నీటి కాలువల నిర్వహణ మరియు నీటి పొదుపుపై ప్రజల్లో చైతన్యం తీసుకు రావడమే ఈ 100 రోజుల లక్ష్యమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ ఇ దేశి నాయక్, ఎఇలు అలి, ప్రసాద్, సాగునీటి సంఘ అధ్యక్షులు బత్తల హరికృష్ణ, పాశం శ్రీహరి రెడ్డి, అత్తిపల్లి శివారెడ్డిలతో పాటు జొన్నవాడ ఆలయ చైర్మన్ తిరువూరు అశోక్ రెడ్డి, కోవూరు టిడిపి అధ్యక్షులు ఇంత మల్లారెడ్డి, ఎంపీటీసీ నాగరాజ, ఆదాల శివారెడ్డి రేబాల రమణా రెడ్డి వెంకురెడ్డి మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని పొట్టేపాలెం గ్రామం, స్వర్ణాల చెరువు నందు నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమాన్ని ప్రారంభించిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు నీటి భద్రతను నీటి సంఘాల అధ్యక్షులు మరియు సభ్యులపై ఉంచడం హర్షణీయం.టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా వంద రోజులపాటు జరగనుంది. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం చెరువు పనులను గుర్తించడం, అనుమతులు మంజూరు చేయించడం, పనులు చేయడం, నివేదికలు మరియు పత్రాలను సమర్పించడం, అదేవిధంగా చేసిన పనులను ప్రజలందరికీ తెలియజేయడం. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. కూటమి ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమాన్ని నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రారంభించడం జరిగింది. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. రైతులకు ఇబ్బంది కలుగకుండా, భారీ వర్షాలు కురిసినా వర్షపు నీటిని చెరువులోకి చేరే విధంగా చేయడం, రైతులకు మేలు జరిగేలా ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుంది. భూగర్భ జలాలు కూడా పెరుగుతాయి. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. కూటమి ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఇంత మంచి కార్యక్రమం చేపట్టడం, ప్రజాప్రతినిధులను, ప్రజలను, రైతులను ఈ కార్యక్రమంలో భాగస్వాములు చేయడం చాలా సంతోషకరం. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో చిన్నపాటి సాగునీటి చెరువుల పునరుద్ధరణ మరియు మరమ్మత్తు పనులు, చెరువులకు నీరు చేరే కాలువలను శుభ్రపరచడం, చెరువు కట్టలను బలోపేతం చేయడం, సమీపంలోని ఉన్న కాలువలను మరియు పై భాగపు చెరువులతో అనుసంధానం చేయడం, వరద నీరు మరియు వర్షపు నీరు చెరువుల్లోకి మళ్ళించే చర్యలు తీసుకోవడం, పచ్చదనం పెంపు కార్యక్రమాలు చేపట్టడం, కొత్త నీటి సంరక్షణ నిర్మాణాలు ఏర్పాటు చేయడం, ప్రతి గ్రామానికి నీటి భద్రత ప్రణాళిక మరియు నీటి బడ్జెట్ సిద్ధం చేయడం, అదేవిధంగా రైతులకు సాగు చేసేందుకు ఉపయోగపడే అనేక పనులను చేపట్టడం జరుగుతాయి. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.

ఈ కార్యక్రమంలో శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, నెల్లూరు ట్యాంక్ కెనాల్ డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ ఏలూరు శివయ్య నాయుడు, మాజీ సర్పంచ్ ఏడుకొండలు, అనికేపల్లి సాగునీటి సంఘం అధ్యక్షుడు పులి హరికృష్ణ యాదవ్, బి.రఘునాథరెడ్డి, పొన్నాల రామచంద్ర రెడ్డి, కందల హరి బాబు యాదవ్, నేరళ్ళ బాలకృష్ణ, ఫిరోజ్, నరసయ్య, జనని బాబు, జితేంద్ర బాబు పెంచలయ్య, కె.శివ కుమార్, కె. వెంకటరమణయ్య, జే.సురేష్, ఎన్.శ్రీనివాసులు, ఎన్. నరసయ్య, బి.పెంచలయ్య నరసింహ, ఎన్.వెంకటరమణయ్య, సుధీర్, చెంచయ్య, శ్రీనయ్య, రవి, గోపి, బాబు, కమూరు వెంకయ్య, వెంకటేశ్వర్లు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటులో అమరావతి బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ టిడిపి కూటమి నేతల సంబరాలు

**- విడవలూరులో భారీ ర్యాలీ నిర్వహించిన టీడీపీ, కూటమి పార్టీల నాయకులు - ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షాలకు ధన్యవాదాలు**






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** అమరావతిని ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా గుర్తిస్తూ పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందడంపై కోవూరు నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి పిలుపు మేరకు విడవలూరు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మరియు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. “అమరావతి మన రాజధాని - అమరావతి మన భవిష్యత్తు” అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలతో విడవలూరు గ్రామ వీధులు మార్మోగాయి. ఈ సందర్భంగా మండల టీడీపీ నాయకులు మాట్లాడుతూ.. ఐదు కోట్ల ఆంధ్రుల కలల రాజధాని అమరావతికి పార్లమెంటులో చట్టబద్ధత కల్పించేలా కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, కేంద్రంలోని కూటమి ప్రభుత్వ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి మన రాష్ట్ర శాశ్వత రాజధాని అని, దీని అభివృద్ధిని అడ్డుకోవడం ఎవరితరం కాదని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ భారీ ర్యాలీలో విడవలూరు మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు మరియు సామాన్య ప్రజలు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# ఏ.బి.ఎన్ కార్యాలయంపై దాడిని ఖండించిన సి.ఆర్.మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ కుమార్

**విజయవాడ, (రాజధాని వార్తలు):** సి.ఆర్.మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ ఏ.బి.ఎన్ కార్యాలయంపై మంగళవారం జరిగిన దాడిని ఒక ప్రకటనలో ఖండించారు. మీడియాపై దాడి అప్రజాస్వామికమని, ప్రజాస్వామ్య ప్రక్రియలో నమ్మకం వున్నా రాజకీయ శక్తులు భౌతిక దాడులకు తెగబడవని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. ఏ.బి.ఎన్ ప్రసారాలపై అభ్యంతరం ఉంటే, దానిని తెలియపరచేందుకు చట్టబద్ధమైన దారులు చాలా ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. స్వయంగా ఒక మీడియా సంస్థను నిర్వహిస్తున్న రాజకీయ నాయకుని పార్టీ ఈ తరహా దాడులకు పాల్పడడం గర్హనీయమని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

# రాజధాని అమరావతికి చట్టబద్ధతపై 3వ డివిజన్లో మిన్నంటిన సంబరాలు

**- సీఎం చంద్రబాబు మంత్రి నారాయణ చిత్రపటాలకు పాలాభిషేకం చేపట్టిన మేయర్ దేవరకొండ సుజాత టిడిపి నాయకులు - థ్యాంక్యూ సీఎం సార్ అంటూ నినాదాలు - పార్లమెంటులో రాష్ట్ర రాజధానిగా అమరావతి బిల్లు ఆమోదం నిర్ణయం చారిత్రాత్మకం అంటూ సంబరాలు విద్యార్థులకు సీట్లు పంపిణీ**






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సపార్లమెంటులో ఆంధ్రుల రాజధాని అమరావతి బిల్లుకు ఆమోదం లభించిన నేపథ్యంలో మున్సిపల్ శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరు నగరంలోని మూడో డివిజన్ సింహపురి కాలనీ ప్రభుత్వ పాఠశాలనందు మేయర్ దేవరకొండ సుజాత, డివిజన్ అధ్యక్షురాలు కోమారి విజయమ్మ వేణుగోపాల్ డివిజన్ ఐకాన్ టిడిపి నేత ముడియాల నారాయణరెడ్డి సీఎం చంద్రబాబు నాయుడు మున్సిపల్ శాఖ మంత్రులు పొంగూరు నారాయణ చిత్రపటాలకు పాలాభిషేకం చేపట్టారు.

విద్యార్థులకు మన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మన రాజధాని అమరావతి అని తెలియజేసి అవగాహన కల్పించి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడుతూ.. మా రాజధాని అమరావతి అంటూ చెప్పుకునేందుకు గర్వంగా ఉందన్నారు. ఆంధ్రుల రాజధానిగా అమరావతి బిల్లుకు పార్లమెంట్ ఆమోదిం చడంపై వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు నాయుడులకు థ్యాంక్యూ పీఎం, సీఎం సార్ అంటూ నినాదాలు చేశారు మంత్రి నారాయణ పర్యవేక్షణలో అమరావతి అభివృద్ధిలో పరుగులు తీస్తుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో టిడిపి సీనియర్ నాయకులు పులుసు వాసు సతీష్ చెన్నయ్య సుధీర్



నాయుడు శ్రీధర్ వెంకటేశ్వర్లు షఫీ లక్ష్మీనారా యణ బత్తల పద్మ దీప్తి వాణి శోభ లక్ష్మీ ప్రసన్న కవిత ప్రశాంతి సుజాత షాకిర



రహమతునిషా షబ్బీ హుస్సేన్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యవసాయమే మన రాష్ట్రానికి వెన్నెముక

**- కూటమి ప్రభుత్వ హయంలో ధాన్యం అమ్మిన కొన్ని గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు - ఆత్రేయపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు, కలెక్టర్ మహేష్ కుమార్**



**ఆత్రేయపురం, (రాజధాని వార్తలు):** రైతే రాజని,వ్యవసాయమే మన వెన్నుముకని, మన రాష్ట్రం వ్యవసాయాధారిత రాష్ట్రమని, వ్యవసాయమే మన బ్రతుకుతెరువని, మన రాష్ట్ర అభివృద్ధి వ్యవసాయం మీద ఆధారపడి ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆత్రేయపురంలో సోమవారం జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, ఆకుల రామకృష్ణ, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ, వాడపల్లి దేవస్థానం పాలక మండలి చైర్మన్ ముదునూరి వెంకటరాజు, పాలూరి సత్యానందం, సివిల్ సప్లై అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులతో కలిసి రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తొలి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆత్రేయపురంలో ప్రారంభిస్తున్నామన్నారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యంలో తేమశాతాన్ని పరీక్షించారు. కొనుగోలు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 23 లక్షల మెట్రిక్ తనుల ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. 5.40 కోట్ల గోతాలను సిద్ధం చేసిందన్నారు. ధాన్యాన్ని రవాణా చేసేందుకు 17,200 లారీలు సిద్ధం చేసిందన్నారు. గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాకు రూ. 2,389లు,సాధారణ రకం ధాన్యానికి రూ. 2,369లు చెల్లిస్తుందన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ధాన్యం అమ్ముకుంటే డబ్బులు వస్తాయో, రావో, ఎప్పుడు వస్తాయో తెలియని దౌర్భాగ్య పరిస్థితి, బరకాలు లేని పరిస్థితి, గిట్టుబాటు ధరలు లేని పరిస్థితులు, ఈ కేవైసీ జరగని పరిస్థితులు అప్పుడు ఉండేవన్నారు. అటువంటి పరిస్థితులు సరిదిద్దుకుని నేడు ధాన్యం అమ్ముకున్న కొన్ని గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ అవుతుందన్నారు. రైతులు అమ్ముకున్న ధాన్యానికి ఆరు గంటల్లోనే డబ్బులు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానిదన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణ కొరకు వినతి



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం పురపాలక సంఘంలో వేసవి కాలంలో త్రాగునీటికి ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం సిపిఎం పెద్దాపురం మండల కమిటి అధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ కె.శ్రీకాంత్రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో మంచినీటికి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని, కావున ముందస్తుగా చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే కొన్ని చోట్ల మంచి నీరు నాచురంగులో సరఫరా అవుతుందని, కోరునీటి పై ఎక్కువ మంది ఆధారపడ్డారని, అలాంటి ప్రాంతాలలో బోర్లు రిపేరు చేసి, త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిరపురపు శ్రీనివాస్, సత్యనారాయణ, అప్పన్న, క్రాంతికుమార్, నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# రూ. 22.8 లక్షలు శ్రీ నూకాలమ్మ హుండీ ఆదాయం

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం మండలం, కాండ్రకోట గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవస్థానం నందు అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా 40 రోజులకు హుండీలు సోమవారం తెరిచి, లెక్కించగా, రూ. 22,08,882 ల ఆదాయం వచ్చిందని సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి ఎం.రాంబాబురెడ్డి తెలిపారు. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమం దేవదాయ శాఖ అధికారులు, దేవస్థాన చైర్మన్, ధర్మకర్తలు సమక్షంలో లెక్కించినట్లు ఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, పోలీస్, రెవెన్యూ సిబ్బంది.



దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# తారు మిక్సర్ ప్లాంట్ల ఏర్పాటును అడ్డుకోవాలి : చొప్పెల్ల నాయకుల విజ్ఞప్తి



**ఆలమూరు, (రాజధాని వార్తలు):** తమ గ్రామంలో తారు మిక్సర్ ప్లాం ట్లను ఏర్పాటు చేయకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవా లని చొప్పెల్లకు చెందిన పలువురు నాయకులు సోమవారం డిమాండ్ చేశారు. ఈ మేరకు వినతి పత్రాన్ని ఎంపీడీవో రాజుకు అందజేశారు. జనసేన మండలాధ్యక్షుడు సూరపురెడ్డి సత్య మాట్లాడుతూ తమ గ్రామంలో తారు మిక్సర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం వల్ల కాలుష్యం కారణంగా స్థానికులు అనేక రకాలుగా ఇబ్బందులు పడతారని అన్నారు. స్థానికులకు ఆస్తమా వంటి రోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. అలాగే మిక్సర్ ప్లాంట్ నుంచి వాహనాలు రాకపోకల వల్ల గ్రామ పరిధిలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, పచ్చని తమ గ్రామంలో ఇటువంటి ప్లాంట్లు ఏర్పాటు సరికాదన్నారు. ఈ అంశంపై గతంలోనే కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఎంపీడీవో రాజుకు సైతం వినతిపత్రం అందించామన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి ఈ ప్లాంట్‌ల ఏర్పాటు అడ్డుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుంకర వెంకన్న,ఆకుల అన్నవరం, సోము శ్రీనివాసు, పల్ల శ్రీను, తోరాటి సత్తిబాబు, కోళ్ల బాబి, నాగిరెడ్డి మహేష్ తది తరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత మాజీ ఉపప్రధాని డా. బాబూ జగజ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు




**కొత్తపేట, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో ఎం ఈ ఎఫ్ ఆధ్వర్యంలో భారత మాజీ ఉపప్రధాని డా.బాబూ జగజ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎం ఈ ఎఫ్ డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ ప్రధాన కార్యదర్శి కుడెల్లి సురేష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎం ఈ ఎఫ్ అధ్యక్షుడు ఉందుర్తి వీర వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొని నియోజక వర్గంలో పలు గ్రామాలలో పర్యటించి బాబూ జగజ్జీవన్ రామ్ గారి విగ్రహాలను పూల మాలలతో అలంకరించి డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ ఈ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.వ్యవసాయంలో నూతన పోకడలు, బలమైన రైల్వే విధానానికి పునాది. 1971లో రక్షణ మంత్రిగా పాకిస్తాన్తో యుద్ధంలో విజయం సాధించడం, దళితుల రక్షణకై రిజర్వేషన్ విధానం కొనసాగింపు మొదలైనవి బాబూ జగజ్జీవన్ రామ్ గారి వల్లనే సాధ్యమైనవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం ఈఎఫ్ కొత్తపేట నియోజక ఇంచార్జి చంద్రమల్ల సుధాకర్, నేకూరి రాజేష్, ఓ ఎన్ జి సి అజూస్ సురేష్, యార్లగడ్డ సురేష్, బూర సర్వరాయుడు, తాతపూడి అబ్బులు, దొండపాటి పనసయ్య, దిగుమర్తి సుదర్శన్, అరుగొల్లు రాజ రమేష్,యార్లగడ్డ జోసెఫ్,



యార్లగడ్డ ప్రసాద్, కొమ్మర రవి, చదలవాడ మధు కిరణ్, కొల్లి వెంకటేష్, మెరిసే నిరీక్షణ్ ఇతర ఎంఈఎఫ్ నాయకులు మరియు ఆయా గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

# ఏఎంసి చైర్మన్ పల్లి మంగాదేవికి అభినందనలు తెలిపిన ఎంపీ హరీష్ మాధుర్

**రావులపాలెం, (రాజధాని వార్తలు):** రావులపాలెంలో జరిగిన కొత్తపేట అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అమలాపురం పార్లమెంట్ ఎంపీ గంటి హరీష్ మాధుర్ ఢిల్లీలో పార్లమెంట్ సెషన్స్ జరుగుతున్న సందర్భంగా హాజరు కాలేకపోయారు. నేడు పల్లి భీమారావు స్వగ్రామానికి వానపల్లి విచ్చేసి మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లి మంగాదేవికి ఎంపీ హరీష్ మాధుర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. పల్లి భీమారావు మంగాదేవి దంపతులకు శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు చెల్లి అశోక్ కొత్తపేట టిడిపి నేతలు పోలబత్తుల సుబ్రహ్మణ్యం గనిశెట్టి వీరేష్ నూకల వీరన్న సిద్ధబత్తుల బహుదూర్ అప్పారి శ్రీను అంబటి సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## పంట అమ్మకం దాకా రైతు వెంటే!

భారతదేశంలో రైతు కోసం కనీస మద్దతు ధర (మినిమమ్ సపోర్ట్ ప్రైస్-ఎమ్ఎస్పీ) ప్రకటించడం కొత్త విషయం కాదు. కానీ రైతు పంటను గిట్టుబాటు ధరకు నిజంగా కొనుగోలు చేయడం మాత్రం ఇప్పటికీ చాలా చోట్ల జరగడం లేదు. అందుకే ఈ రోజు రైతు అడుగుతున్న అసలు ప్రశ్న- "ప్రభుత్వం ధరను మాత్రమే ప్రకటిస్తుందా? లేక రైతు పంటను నిజంగా కొనుగోలు చేస్తుందా?". ఈ ప్రశ్నకు తెలంగాణ ప్రభుత్వం తన చర్యలతో సమాధానం చెబుతున్నది. రైతు భరోసా, రుణమాఫీ, పంట నష్టం సహాయం, పంట బీమా, సన్న రకపు ధాన్యానికి బోనస్, మొక్కజొన్న- జొన్నలకు ఎమ్ఎస్పీ కొనుగోళ్లు, మార్క్‌ఫెడ్ ద్వారా మార్కెటింగ్ భరోసా... ఇవన్నీ కలిపి చూస్తే తెలంగాణలో ప్రస్తుతం ఉన్నది కేవలం వ్యవసాయంపై మాట్లాడే ప్రభుత్వం కాదు- రైతు పక్షాన నిలబడి, రైతు జీవితాన్ని సంపూర్ణంగా అర్థం చేసుకున్న ప్రభుత్వం అన్నది స్పష్టమవుతున్నది. భారతదేశంలో వ్యవసాయంపై చర్చ జరిగేటప్పుడు చాలా సందర్భాల్లో మనం ఉత్పత్తి గురించే ఎక్కువగా మాట్లాడుతుంటాం. దిగుబడులు ఎలా పెంచాలి, మెరుగైన విత్తనాలు ఎలా అందించాలి, సాగునీరు ఎలా కల్పించాలి, యాంత్రీకరణ ఎలా తీసుకురావాలి... ఇవన్నీ అవసరమైన అంశాలే. కానీ రైతు జీవితాన్ని దగ్గరగా గమనించిన నాకు ఒక విషయం స్పష్టంగా తెలుసు- రైతు అసలు సమస్య పంట పండించడం కాదు, పండించిన పంటను గిట్టుబాటు ధరకు అమ్ముకోవడమే. ఒక రైతు విత్తనం వేస్తాడు. ఎరువు వేస్తాడు. కూలి ఖర్చు పెడతాడు. ప్రకృతి విపత్తులను, తెగుళ్లను, మార్కెట్ అనిశ్చితిని ఎదుర్కొంటాడు. కానీ చివరికి తన పంటను మార్కెట్‌కు తీసుకెళ్లినప్పుడు సరైన ధర రాకపోతే, అతని కష్టం అంతా విలువ కోల్పోయినట్టే! అందుకే రైతు సంక్షేమం అంటే కేవలం పంట పండించే దశలో సాయం కాదు, పంట అమ్ముకునే దశలో కూడా ప్రభుత్వం రైతు పక్కన నిలవాలి. ఇదే తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ దృక్పథం. దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అనేక పంటలకు కనీస మద్దతు ధర ప్రకటిస్తోంది. కనీస మద్దతు ధర ప్రకటించడం తప్పు కాదు. కానీ రైతు అడిగే అసలు ప్రశ్న ఏమిటంటే- "ప్రకటించిన మద్దతు ధర రైతు చేతికి నిజంగా చేరుతోందా?" అన్నది. మద్దతు ధర కాగితాలపై ఉండొచ్చు. ప్రకటనల్లో ఉండొచ్చు. కానీ రైతు మార్కెట్ యార్డుకు వెళ్లినప్పుడు, అక్కడ వ్యాపారి తక్కువ ధర చెబితే, ప్రభుత్వ కొనుగోలు లేకపోతే ఆ కనీస మద్దతు ధర ఉపయోగం రైతుకు ఉండదు. అందుకే- కనీస మద్దతు ధర అంటే కేవలం ప్రకటన కాదు, రైతు చేతికి అందే హామీ కావాలి. ఈ విషయంలో తెలంగాణ రాష్ట్రం ఒక స్పష్టమైన మార్గాన్ని చూపుతోంది. ఈ రోజు దేశంలో చాలా రాష్ట్రాలు కనీస మద్దతు ధర గురించి మాట్లాడుతున్నాయి. కానీ తెలంగాణ మాత్రం కనీస మద్దతు ధరను రైతు జీవితంలో అమలయ్యే విధానంగా మార్చుతోంది. కేంద్ర ప్రభుత్వ+ Price Support Scheme (PSS) కింద ప్రధానంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు వంటి కొన్ని పంటలకు మాత్రమే పరిమిత మద్దతు ఇస్తోంది. అంతేగాక, రాష్ట్రం మొత్తం ఉత్పత్తిలో కూడా కేవలం 25శాతం వరకు మాత్రమే కొనుగోలు చేసే పరిమితి ఉంది. అంటే కనీస మద్దతు ధర ప్రకటించినా, రైతులందరికీ పూర్తి రక్షణ ఉండదు. ఇక్కడే తెలంగాణ భిన్నంగా ఆలోచిస్తోంది. రైతు కోసం ధర ప్రకటించడం కాదు, రైతు పంటను కొనుగోలు చేయడం ముఖ్యం అని తెలంగాణ నిరూపిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం రైతులకు కేవలం కనీస మద్దతు ధర మాత్రమే కాకుండా, సన్న రకపు ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తూ గత రెండు సంవత్సరాలుగా అమలు చేస్తోంది. ఇది రైతుకు నేరుగా అదనపు ఆదాయం. దిగుబడిని బట్టి ఎకరాకు రూ.20,000 నుంచి రూ.25,000 వరకు అదనపు లాభం రైతులకు లభిస్తోంది. ఇది ఒక ముఖ్యమైన అంశం, ఎందుకంటే వ్యవసాయ విధానం కేవలం "ఎంత పండింది?" అన్నదానికే పరిమితం కాకూడదు. "రైతు చేతిలో ఎంత మిగిలింది?" అన్నదే అసలు ప్రశ్న. ఈ ప్రశ్నకు తెలంగాణ ప్రభుత్వం ఆచరణలో సమాధానం చెబుతోంది. గత రెండు సంవత్సరాల్లో తెలంగాణ ప్రభుత్వం మొక్కజొన్న, జొన్న వంటి పంటలకూ కనీస మద్దతు ధర ఆధారంగా కొనుగోళ్లు చేపట్టడం ద్వారా రైతుల్లో విశ్వాసాన్ని పెంచింది. ఇది చిన్న విషయం కాదు. ఎందుకంటే దేశవ్యాప్తంగా కనీస మద్దతు ధర గురించి మాట్లాడినా, రైతు చేతికి నిజంగా మద్దతు ధర అందేలా, ప్రభుత్వ కొనుగోలు ద్వారా భరోసా కల్పిస్తున్న రాష్ట్రాలు చాలా అరుదు. తెలంగాణ మాత్రం స్పష్టంగా చెబుతోంది- "రైతు పంట ఏదైనా కావచ్చు, రైతు నష్టపోకుండా చూడటం ప్రభుత్వ బాధ్యత". తెలంగాణలో ఈ కొనుగోలు వ్యవస్థను సమర్థంగా అమలు చేస్తున్న నోడల్ ఏజెన్సీ మార్క్‌ఫెడ్. రైతు పంటకు మార్కెట్‌లో ధర పడిపోతే, ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కనీస మద్దతు ధర ఆధారంగా కొనుగోలు చేస్తోంది. 2023-24 నుంచి 21 మార్చి 2026 వరకు మార్క్‌ఫెడ్ ద్వారా 2,96,424 మంది రైతులు లబ్ధి పొందగా, 7,94,716 మెట్రిక్ టన్నుల వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు జరిగాయి. మొత్తం కొనుగోళ్ల విలువ రూ.2,655 కోట్లు. ఇందులో 2023-24లో జొన్న కొనుగోలు 93,900 మెట్రిక్ టన్నులు, 2024-25లో జొన్న కొనుగోలు 1,54,281 మెట్రిక్ టన్నులు, 2025-26లో మొక్కజొన్న కొనుగోలు 3,76,167 మెట్రిక్ టన్నులు కాగా, మొక్కజొన్న కొనుగోలు విలువ రూ.902.80 కోట్లు. ఈ గణాంకాలు ఒక విషయాన్ని స్పష్టంగా చెబుతున్నాయి- తెలంగాణలో కనీస మద్దతు ధర కేవలం పత్రికా ప్రకటన కాదు, రైతు జీవితంలో అమలు అవుతున్న వాస్తవం. తెలంగాణ ప్రభుత్వం రైతు కోసం తీసుకుంటున్న చర్యలు కేవలం మార్కెటింగ్‌కే పరిమితం కావు. రైతు జీవితంలోని ప్రతి దశలో ప్రభుత్వం అండగా నిలవాలి అనే ఉద్దేశంతో సమగ్ర చర్యలు తీసుకుంటోంది.

# ప్రెస్ అక్రిడిటేషన్లపై విచారణ కమిటీని రద్దు చేయాలి

### - అక్రిడిటేషన్ల జారీలో స్థానిక పత్రికలకు అన్యాయం
### - పిజిఆర్ఎస్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ప్రెస్ అక్రిడిటేషన్ల మంజూరులో స్థానిక పత్రికలకు అన్యాయం జరుగుతోందని లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ (ఎల్ఎన్ఎ)ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎం.అభిశిక్త్ కిషోర్‌కు ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్)లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలసి సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. నేషనల్ న్యూస్ ఎక్స్‌ప్రెస్ దినపత్రిక ప్రెస్ అక్రిడేషన్ల కొరకు దరఖాస్తు చేసుకోగా దానిపై వచ్చిన తప్పుడు ఫిర్యాదును ఆసరాగా చేసుకుని ఆర్డిఓ, ఎస్‌డిసి, డీడీలతో విచారణ కమిటీ వేయడం నిబంధనలకు విరుద్ధమని ఆయనకు తెలిపారు. ఉద్దేశపూర్వకంగా సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ గత కలెక్టర్‌కు తప్పుడు సమాచారం ఇచ్చారని అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు ఆమోదం లేకుండానే ఈ విచారణ కమిటీ వేయించారని తెలిపారు. ప్రెస్ రిజిస్ట్రేషన్ అండ్ పిరియాడికల్స్ యాక్ట్ :2023, ప్రెస్ అక్రెడిటేషన్స్ జీవో 84/2025కు ఇది వ్యతిరేకమని, పత్రికా స్వేచ్ఛకు భంగకరంగా భావిస్తున్నామని తెలిపారు. గాజువాకలో జరుగుతున్న భూకబ్జాలు, పిడిఎస్ పేదల బియ్యం అక్రమ రవాణాపై నేషనల్ న్యూస్ ఎక్స్‌ప్రెస్ దినపత్రిక వార్తలు రాస్తూ అధికారులకు ఆ పత్రిక సహకరిస్తుందన్నారు. దీనివల్ల అనేక మంది అక్రమార్కులు జైలుకు వెళ్లాల్సి వచ్చిందని, పలువురుపై పిడి యాక్ట్, రౌడీషీట్లు కూడా తెరిచారని చెప్పారు. కంబాల చిన వాసు అనే భూకబ్జాదారుడు స్టీల్ ప్లాంట్ భూములను కబ్జా చేస్తూ నకిలీపట్టాలు సృష్టిస్తున్నాడని, అదే వ్యక్తి ఆ పత్రిక ప్రచురణ, ముద్రణ చిరునామాలు తేడా ఉన్నాయంటూ అక్రిడేషన్లు రద్దు చేయాలని పిజి ఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశాడన్నారు. దానిపై ప్రెస్ అక్రిడేషన్ కమిటీ పరిశీలిస్తే ఎవరికి అభ్యంతరం లేదని, రెవెన్యూ అధికారులతో కమిటీ వేయడం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే ఆ కమిటీని రద్దు చేయాలని కోరారు. ఒక ఎంప్యానల్డ్ దినపత్రిక నియోజకవర్గాల వారిగా ప్రెస్ అక్రిడిటేషన్లు పొందే అర్హత ఉన్నప్పటికీ వాటిని నిలుపుదలతో పాటు కొన్ని స్థానిక పత్రికలకు, ఫ్రీ లాన్స్ జర్నలిస్టులకు ఉద్దేశపూర్వకంగా సమాచార శాఖ డిడి నిలుపుదల చేశారని కలెక్టర్ తెలిపారు.

ఒక ప్రముఖ దినపత్రికకు, దాని అనుబంధ న్యూస్ ఏజెన్సీకి నిబంధనలకు విరుద్ధంగా ప్రెస్ అక్రిడేషన్లు మంజూరు చేశారని తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సమస్య పరిష్కారానికి జాయింట్ కలెక్టర్ కు ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.సత్యనారాయణ, ఏపీయూడబ్ల్యూజే గాజువాక యూనిట్ అధ్యక్షుడు కొయిలాడ పరుశురాం, ఏఎస్ఎంఎన్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొల్లి కమల్ కుమార్, బి.నారాయణ రావు, రామరాజు, సన్నీ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం చేపట్టిన మరో జలయజ్ఞం

### "నీటి భద్రత - సాగు నీటి సంఘాల బాధ్యత"
### కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం, (రాజధాని వార్తలు):** రానున్న రోజులలో ప్రజలు ఎటువంటి నీటి ఇబ్బందులు ఎదుర్కొనకూడదని నీటి భద్రతకు ప్రభుత్వం చేపట్టిన ఒక జల యజ్ఞమని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "నీటి భద్రత – సాగు నీటి సంఘాల బాధ్యత" కార్యక్రమాన్ని సోమవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం సమనసలో ఎమ్మెల్యే ఆనందరావు ప్రారం భించారు. ప్రభుత్వం చేపట్టిన "నీటి భద్రత – సాగు నీటి సంఘాల బాధ్యత" కార్యక్రమానికి నేతృత్వం వహించి సాగునీటి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. తక్షణమే పనులు ప్రారంభించి క్షేత్రస్థాయిలో మార్పు కనిపించేలా చూడడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. సమనస లాకులను ఆయన క్షేత్రస్థాయిలో సందర్శించి ప్రస్తుత పరిస్థితిని పూడికతీత పనుల అవశ్యకతను అధికారులతో చర్చించారు. ఈ బృహత్తర కార్యక్రమం ఏప్రిల్ 6 నుండి జులై 5 వరకు 90 రోజుల పాటు కొనసాగుతుందని ఇందులో భాగంగా చెరువుల పునరుద్ధరణ,భూగర్భ జలాల పెంపునకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పనుల అమలు కోసం కేటాయించిన 70 రోజుల సమయాన్ని సద్వినియోగం చేసుకుని రైతులకు మేలు జరిగేలా పనులు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే స్థానిక రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. రైతులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ముందుచూపుతో నీటి ఇబ్బందులు రాకుండా చూసేందుకు ప్రవేశపెట్టిన మరో జలయజ్ఞం పథకం" నీటి భద్రత – సాగు నీటి సంఘాల బాధ్యత" అని అన్నారు. ఈ కార్యక్ర మంలో నీటి పారుదల శాఖ అధికారులు, సాగునీటి సంఘాల ప్రతినిధులు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాన్ బాస్కో స్వచ్ఛంద సంస్థ ద్వారా ట్రైనింగ్ పొందిన 60 మంది మహిళలకు సర్టిఫికెట్లు అందజేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** డాన్ బాస్కో స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఉచిత కుట్టు మిషన్ ట్రైనింగ్ పూర్తి చేసిన 60 మంది మహిళలకు 37 వార్డు పెయిన్దొరపేట వద్ద దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదగా సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలకు కుట్టు మిషన్ల ద్వారా ఉపాధితో పాటు తన కుటుంబ పోషణకు ఎంతో సహకారం అందుతుందని తెలియజేశారు. ప్రతి కుటుంబం అభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తారని, పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దటంలో మహిళలు అత్యంత కీలక పాత్ర వహిస్తారని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. కుటుంబంలో ఎన్ని సమస్యలు ఉన్నా పిల్లల విద్యాభ్యాసానికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మహిళలకు వివరించారు. అదేవిధంగా ట్రైనింగ్ పూర్తి చేసిన వారికి తనవంతుగా త్వరలో విడతల వారీగా ఉచిత కుట్టు మిషన్లు అందజేయడానికి సహకారం అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాదిక్, స్థానిక జనసేన వార్డు అధ్యక్షులు రవి, కూటమి శ్రేణులు పెద్దలు చిన్నా, తాతాజీ, జోగిరాజు, నర్సింగ్, మనీ, పవన్, హరి, శ్రీనివాస్, సత్యవతి, సురేష్, కేఎఫ్ రాజు, రత్నం, పెద్దయ్య, తాతారావుతో పాటు ప్రభావతి డైరెక్టర్ దాసు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో గ్రామాలకు మహర్దశ



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** కూటమి ప్రభుత్వం నిర్మిస్తున్న సీసీ రోడ్లతో గ్రామాలలో మహర్దశ రానుందని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మకాయల రంగనాగ్ అన్నారు. సామర్లకోట మండలం పనసపాడు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను సోమవారం రంగనాగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా నాణ్యతలో రాజీ లేకుండా సకాలంలో పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ పివి రామకృష్ణయ్య, మండల పార్టీ అధ్యక్షులు ముసిరెడ్డి శ్రీరాములు, నాయకులు చీకట్ల వెంకటేష్, ఈతలోవరాజు, కూతురు శ్రీనివాస్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# 48వ వార్డులో బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** జీవీఎంసీ 48వ వార్డులో 48వ వార్డు మాజీ కార్పొరేటర్, మాజీ జీవీఎంసీ బిజెపి ఫ్లోర్ లీడర్, మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్ గంకల కవిత అప్పారావు యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం బీజేపీ 47వ ఆవి ర్భావ దినోత్సవ వేడుకలను ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా గంకల మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక శత్రు దేశాలు దాడి చేసేందుకు కూడా వెనకడుగు వేశాయన్నారు. ప్రపంచంలో అతిపెద్ద శక్తివంతమైన రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ ఈ రోజు ఒక మహావృక్షంగా మారిందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక కుల, మత ఘర్షణలు లేవని తెలిపారు. 'సబ్ కా సాత్ సబ్ కా వికాస్' నినాదంతో బీజేపీ అడుగులు వేస్తోందన్నారు. దేశ నిర్మాణంలో సమస్యల పరిష్కారనికి భారతీయ జనతా పార్టీ అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. బీజేపీ కార్యకర్తలు సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి రావడానికి కృషి చేయాలన్నారు. విశాఖ నార్త్ లో ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు సారధ్యంలో బిజెపి పార్టీ మరింత బలపడుతుందన్నారు. గడిచిన ఐదేళ్లలో బిజెపి పార్టీ తరఫున పోటీ చేసి జీవీఎంసీ ఎన్నికల్లో కార్పొరేటర్ గా గెలిచి ప్రజల మన్ననలు పొందడం జరిగిందని, వార్డు అభివృద్ధి బిజెపి పార్టీతో సాధ్యమని నిరూపించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య



నాయకులు, కార్యకర్తలతో కలిసి డాన్సులు వేసి కార్యకర్తల్లో ఉత్తేజాన్ని నింపారు. ఇదే ఉత్తేజంతో రానున్న జీవీఎంసీ కార్పొరేషన్ ఎన్నికలలో బిజెపికి అధిక సీట్లు గెలుపొం దేలా కార్యకర్తలు, నాయకులు ముందుకు రావాలని పిలుపుని చ్చారు. అనంతరం వార్డులో సుమారు 200 మంది పేద ప్రజలకు గంకల కవితా అప్పారావు యాదవ్ చేతుల మీదుగా బియ్యం పంపిణీ చేశారు. వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా నని, ప్రజలకు ఏ సమస్య ఏర్పడిన తక్షణమే తనను సంప్రదిం చాలని గంకల కవిత అప్పారావు యాదవ్ పిలుపునిచ్చారు.

# మాజీ సర్పంచ్‌లకు ఘన సన్మానం

### - గ్రామాల అభివృద్ధికి అనుభవాన్ని ఉపయోగించాలి : ఎమ్మెల్యే పంతం నానాజీ

**కరప, (రాజధాని వార్తలు):** గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేసిన మాజీ సర్పంచులకు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఘనంగా సన్మానం చేశారు. కరప మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలోని చంద్రన్న సమావేశ మందిరంలో సోమవారం ఎంపీపీ పెంకె శ్రీలక్ష్మి సత్తిబాబు, జడ్పీటీసీ యాళ్ల సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని, మాజీ సర్పంచులకు సాలువాలు కప్పి మెమెంటోలు, బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ సర్పంచ్‌గా సేవ చేయడం గొప్ప అవకాశమని, మండలంలో 23 మంది సర్పంచుల్లో 13 మంది మహిళలు ఉండటం గర్వకారణమని పేర్కొన్నారు. పార్టీ లకు అతీతంగా గ్రామాభివృద్ధికి సహకరించినవారిని అభినందించారు. కరోనా కాలంలో అందించిన సేవలు ప్రశంసనీయమని, ఇకపై ఏ పార్టీలో ఉన్నా తమ అనుభవాలను గ్రామాల అభివృద్ధికి వాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిక్కాల రామచంద్రరావు, చప్పిడి వెంకటేశ్వరరావు, నులుకుర్తి వెంకటేశ్వరరావు, పెంకె శ్రీనివాస్ బాబా, డీసీసీ చైర్మన్ పుణ్యమంతుల గంగ సత్యనారాయణ, సైనవరపు భవాని శంకర్, వెలుగుబంట్ల సూర్యనారాయణమూర్తి (సూరిబాబు), దూడల నారాయణ, బందారు మురళి, భోగి రెడ్డి గంగాధర్, భోగి రెడ్డి కొండబాబు, యాళ్ల వీర వెంకట సత్యనారాయణ (పండు) తదితరులు పాల్గొన్నారు.

# అనిల్ రావిపూడి అజ్ఞాతవాసం: కొత్త మిషన్ వెనుక అసలు కథ



టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న దర్శకుడు అనిల్ రావిపూడి ప్రస్తుతం ఒక సుదీర్ఘ విరామంతో కూడిన కొత్త మిషన్‌కు శ్రీకారం చుట్టారు. ఇటీవల జరిగిన రాక్షస సక్సెస్ మీట్‌లో ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఫిలిం నగర్ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీశాయి. గత కొద్ది రోజులుగా హైదరాబాద్ నగరంలో గడిపిన అనిల్.. ఇకపై కొన్ని నెలల పాటు తాను ఎక్కడా కనిపించనని స్పష్టం చేశారు. తన తదుపరి సినిమా కథా చర్చల్లో పూర్తిగా మునిగి పోవడమే ఈ అజ్ఞాతవాసానికి ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. ఈ ఈవెంట్ ముగిసిన వెంటనే అనిల్ రావిపూడి ముంబైకి ప్రయాణమవ్వడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా దర్శకులు తమ కథా రచనల కోసం ప్రశాంతమైన లొకేషన్లను వెతుకుతుంటారు. అయితే ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులు, ముఖ్యంగా ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా విదేశీ ప్రయాణాలు రిస్క్‌తో కూడుకున్నవిగా మారాయి. గగన తలాలు మూసివేయడం, విమాన సర్వీసులు రద్దు కావడం వంటి పరిణామాల నేపథ్యంలో అనిల్ తన స్క్రిప్ట్ వర్క్ కోసం భారత్‌లోని సురక్షితమైన, ప్రశాంతమైన ప్రాంతాన్నే ఎంచుకున్నట్లు సమాచారం. అనిల్ రావిపూడి ముంబై ప్రయాణం వెనుక పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇది కేవలం వేరే ప్రాంతానికి వెళ్లడానికి ఒక ట్రాన్సిట్ పాయింట్ మాత్రమేనా లేక బాలీవుడ్ ప్రముఖులతో ఏవైనా చర్చలు జరపడానికి వెళ్తున్నారా అనేది ఆసక్తికరంగా మారింది. సాధారణంగా టాలీవుడ్ దర్శకులు విదేశాలు కుదరకపోతే లవాసా, అరకు, ఊటీ లేదా కొడైకెనాల్ వంటి హిల్ స్టేషన్లకు వెళ్లి కథలు రాస్తుంటారు.

అనిల్ కూడా తన టార్గెట్ X స్క్రిప్ట్ కోసం ఇటువంటి ఏదైనా ఎగ్జోటిక్ లొకేషన్‌కు వెళ్లి.. బాహ్య ప్రపంచానికి దూరంగా కథను సిద్ధం చేసే అవకాశం ఉంది. ఎఫ్ 2 వంటి బ్లాక్‌బస్టర్ ఫ్రాంచైజీలతో నవ్వులు పూయించడమే కాకుండా మెగాస్టార్ చిరంజీవి, నందమూరి బాలకృష్ణ వంటి దిగ్గజ హీరోలతో బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసిన ఘనత అనిల్ సొంతం. కేవలం కమర్షియల్ సక్సెస్ మాత్రమే కాకుండా.. తన సినిమాకు జాతీయ అవార్డును కూడా అందు కుని తన సత్తా చాటారు. ఇప్పుడు ఆయన సిద్ధం చేస్తున్న కథ ఎలాంటి బ్యాక్‌డ్రాప్‌తో ఉండబోతుందనే దానిపై పరిశ్రమలో రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రావి పూడి మళ్ళీ తన మార్కు హిలేరియస్ ఎంటర్‌టైనర్‌తో వస్తారా లేక గత చిత్రం తరహాలోనే యాక్షన్ ఎమోషనల్ డ్రామాను ఎంచుకుంటారా అనేది వేచి చూడాలి.

ఏది ఏమైనా అనిల్ రావిపూడి తీసుకున్న ఈ విరామం ఒక భారీ ప్రాజెక్టుకు సంకేతంగా కనిపిస్తోంది. బహుశా ఈసారి ఒక పాన్ ఇండియా సబ్జెక్ట్‌తో ముంబై వేదికగా ఏదైనా పెద్ద ప్లాన్ చేస్తున్నారేమో అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. కొన్ని నెలల పాటు ఆయన కెమెరా కంటికి దూరంగా ఉన్నా... కలం మాత్రం బాక్సాఫీస్‌ను షేక్ చేసే పదునైన కథను సిద్ధం చేస్తోంది. కొన్ని నెలల అజ్ఞాతవాసం ముగిసిన తర్వాత అనిల్ రావిపూడి తన తదుపరి చిత్రంతో ఎలాంటి సంచలనాలు సృష్టిస్తారో చూడాలి.

# డెకాయిట్ మామూలు లవ్‌స్టోరీ కాదు!



టాలీవుడ్‌లో వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ తన కంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న హీరో అడివి శేష్ ఇప్పుడు మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన నటించిన తాజా సినిమా డెకాయిట్ పై ఇప్పటికే ఆడియన్స్‌లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా ప్రేమకథ ప్రధానాంశంగా తెరకెక్కడం విశేషం. గతంలో తన సినిమాల్లో ప్రేమ అంశం పరిమితంగానే ఉండేదని, కానీ డెకాయిట్‌లో మాత్రం పూర్తిగా ప్రేమ కథే కథనాన్ని ముందుకు నడిపిస్తుందని అడివి శేష్ వెల్లడించారు. నా గత సినిమాల్లో లవ్ స్టోరీ కేవలం ఒక భాగం మాత్రమేనని, కానీ డెకాయిట్‌లో ప్రేమకథే ప్రధానంగా ఉంటుందని, ఈ లవ్ స్టోరీలో యాక్షన్ ఎలిమెంట్స్ కూడా ఉంటాయని, అవి ఆడియన్స్‌ను ఆశ్చర్యానికి గురిచేస్తుందని, ముఖ్యంగా సినిమాలోని భావోద్వేగాలు చాలా సహజంగా, నిజాయితీగా అనిపిస్తాయని శేష్ చెప్పిన మాటలు సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి.

**యాక్షన్ లవ్‌స్టోరీగా వస్తోన్న డెకాయిట్**

ఈ సినిమాకు షానియెల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. డెకాయిట్ కథను షానియెల్ ప్రేమ, యాక్షన్, ఎమోషన్‌ల సమ్మేళనంగా తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా యాక్షన్‌తో కూడిన లవ్ స్టోరీగా ఇది కొత్త అనుభూతిని ఇవ్వనుందని చిత్ర యూనిట్ చాలా నమ్మకంగా చెబుతోంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా మృణాల్ ఠాకూర్ నటిస్తున్నారు. ఇప్పటికే తన నటనతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న మృణాల్, ఈ సినిమాలో కీలకమైన భావోద్వేగ పాత్రలో కనిపించనున్నారు.

అదే విధంగా ప్రముఖ దర్శకుడు, నటుడు అను రాగ్ కశ్యప్ ఈ సినిమాతో టాలీవుడ్‌కు ఎంట్రీ ఇస్తుండగా, బాలీవుడ్ నటి జైన్ మేరీ ఖాన్ మరో కీలక పాత్రలో నటించడం సినిమాకు మరింత బలాన్ని చేకూరుస్తుంది.

**ఏప్రిల్ 10న డెకాయిట్ రిలీజ్**

ఈ సినిమాను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ యార్లగడ్డ నిర్మించగా, ప్రొడక్షన్ వాల్యూస్, టెక్నికల్ స్టాండర్డ్స్ విషయంలో ఎలాంటి రాజీ లేకుండా సినిమాను రూపొందించినట్లు సమాచారం. డెకాయిట్ సినిమా ఏప్రిల్ 10న విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించగా, అడివి శేష్ వ్యాఖ్యలతో సినిమాపై ఉన్న హైప్ మరింత పెరిగింది. ప్రేమకథకు యాక్షన్ మేళవింపుతో కొత్త అనుభూతిని అందించే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలా నిలుస్తుందో చూడాలి.


# మొదటి రోజు రూ.300 కోట్లు కొట్టే సినిమా.. ఇంకొక్క ఏడాది!



ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో భారీ అంచనాల నడుమ తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం వారణాసి విడుదలకు కౌంట్ డౌన్ మొదలైంది. సూపర్ స్టార్ మహేష్ బాబు లీడ్ రోల్ లో దర్శక ధీరుడు ఎస్ ఎస్ రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ 7వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఆ విషయాన్ని చిత్ర బృందం ఇప్పటికే అధికారికంగా ప్రకటించింది. విడుదలకు సరిగ్గా ఏడాది సమయం ఉండటంతో.. చిత్ర యూనిట్ సోషల్ మీడియా వేదికగా ప్రత్యేక పోస్ట్ షేర్ చేసింది. ఇంకో ఏడాది తర్వాత ఇదే రోజు వారణాసి షో టైం అంటూ ప్రకటిస్తూ, సినిమా విడుదలలో ఎటువంటి ఆలస్యం ఉండదని క్లారిటీ ఇచ్చింది. దీంతో అభిమానుల్లో ఉత్సాహం మరింత పెరిగింది. ప్రస్తుతం సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో వేగంగా కొనసాగుతోంది. మహేష్ బాబు, హీరోయిన్ ప్రియాంక చోప్రా సహా ఇతర కీలక తారాగణంపై ప్రస్తుతం కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. సినిమాలో విలన్ పాత్రలో మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్న సంగతి తెలిసిందే. ఎంఎం కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నారు. వారణాసి సాధారణ యాక్షన్ సినిమా కాకుండా, ఒక గ్లోబల్ అడ్వెంచర్‌గా తెరకెక్కుతోంది. వారణాసి నగరంలోని పురాతన రహస్యాలు, అంటార్కిటికాలోని మంచు ప్రాంతాలు, ఆఫ్రికా అడవులు వంటి విభిన్న ప్రదేశాల్లో కథ సాగుతుందని సమాచారం. హాలీవుడ్ స్థాయి టెక్నికల్ విలువలతో సినిమా రూపొందిస్తున్నారు. చిత్రంలో మహేష్ బాబు రుద్ర అనే పవర్ ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. అందుకోసం ఆయన ప్రత్యేకంగా విదేశాల్లో శిక్షణ కూడా పొందారు. కొత్త లుక్, యాక్షన్ సీక్వెన్సులతో ఆయన అభిమానులను ఆకట్టుకోనున్నారు. తాజాగా ఆయన కూడా పోస్ట్ పెట్టారు. "ప్రపంచం ఇంకా సిద్ధంగా లేని ఒక సంచలనం.. కేవలం ఒకే ఒక్క సంవత్సరంలో" ప్రపంచ సినిమా రంగంపై తన ఆధిపత్యాన్ని చాటబోతోంది. వారణాసి మూవీ.. ఏప్రిల్ 7, 2027 నుంచి రుద్ర ఆగమనం.. మరో ఒక్క సంవత్సరంలో" అంటూ రాసుకొచ్చారు. అయితే సినిమాను శ్రీ దుర్గా ఆర్ట్స్ పతాకంపై నిర్మాత కేఎల్ నారాయణ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. దాదాపు రూ.1200 కోట్లకు పైగా వ్యయంతో రూపొందిస్తున్నారు.

ఇప్పటికే బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ వంటి చిత్రాలతో భారతీయ సినిమాకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చిన రాజమౌళి.. వారణాసితో మరింత పెద్ద రికార్డులు సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. విడుదల రోజునే రూ.300 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి.. ఇండియన్ సినిమా చరిత్రలోనే అత్యధిక ఓపెనింగ్స్ సాధించిన చిత్రంగా రికార్డు క్రియేట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. ఏదేమైనా మరో ఏడాదిలో థియేటర్లలో సందడి చేయబోతున్న వారణాసిపై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఈ లోపు టీజర్లు, ట్రైలర్లు, మేకింగ్ వీడియోలతో ప్రేక్షకులను అలరించేందుకు చిత్ర బృందం సిద్ధమవుతోంది.

# స్త్రీలకు అవమానం.. నోరా ఫతేహీపై మహిళా కమిషన్ సీరియస్!



సినిమా ప్రమోషన్ల కోసం వివాదాస్పద సాహిత్యం లేదా దృశ్యాలను విడుదల చేయడం అనేది నేడు ఒక బాధ్యతా రాహిత్యమైన పబ్లిసిటీ స్టంట్‌గా మారుతోంది. సెన్సార్ బోర్డు (సీబీఎఫ్‌సి) నిబంధనలు ప్రధానంగా థియేటర్లలో ప్రదర్శించే వెర్షన్‌కే పరిమితం కావడంతో డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో విడుదలయ్యే ప్రమోషనల్ కంటెంట్‌ను నిర్మాతలు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఈ గ్రే ఏరియాను అడ్డుకోవడానికి సెన్సార్ బోర్డు తన పరిధిని డిజిటల్ మాధ్యమాలకు కూడా విస్తరించాల్సిన అవసరం ఉందని విశ్లేషిస్తున్నారు. కేవలం కట్స్ చెప్పడమే కాదు.. నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై భారీ జరిమానాలు విధించడం ద్వారానే ఇటువంటి ధోరణులకు అడ్డుకట్ట వేయడం సాధ్యమవుతుంది. మహిళా కమిషన్ వంటి రాజ్యాంగబద్ధమైన సంస్థల జోక్యం ఇక్కడ అత్యంత కీలకం. సెన్సార్ బోర్డు కేవలం సాంకేతికపరమైన తనిఖీలు చేస్తే.. మహిళా కమిషన్ సమాజంలోని నైతిక విలువలు, మహిళల గౌరవానికి భంగం కలిగే ప్రతి సందర్భంలోనూ జవాబుదారీతనాన్ని డిమాండ్ చేస్తుంది. కేడీ - ది డెవిల్ సినిమా విషయంలో నోరా ఫతేహి, సంజయ్ దత్ వంటి అగ్ర తారలను నేరుగా విచారణకు పిలవడం వల్ల సృజనాత్మకత పేరుతో అశ్లీలతను ప్రోత్సహించే మేకర్స్‌కు ఒక బలమైన హెచ్చరిక వెళ్లినట్టయింది. చట్టపరమైన చర్యల భయం ఉన్నప్పుడే బాధ్యతాయుతమైన సినిమా మేకింగ్ సాధ్యమవుతుంది. అయితే ఇటువంటి నియంత్రణలు సృజనాత్మక స్వేచ్ఛను దెబ్బతీస్తాయనే వాదన కూడా వినిపిస్తుంటుంది. కానీ స్వేచ్ఛ అనేది సామాజిక బాధ్యతతో కూడి ఉండాలి. కళాకారులు, దర్శకులు తాము చేసే పని సమాజంపై ముఖ్యంగా యువతపై ఎటువంటి ప్రభావం చూపుతుందో ఆలోచించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం, సెన్సార్ బోర్డు సమన్వయంతో ఒక స్పష్టమైన డిజిటల్ ప్రమోషన్ పాలసీని తీసుకురావాల్సిఉందని విశ్లేషిస్తున్నారు. అప్పుడే సినిమా పబ్లిసిటీ అనేది వివాదాల చుట్టూ కాకుండా.. సినిమాలోని ప్రతిభ, కంటెంట్ చుట్టూ తిరుగుతుంది. కన్నడ చిత్రం కేడీ - ది డెవిల్‌లో నోరా ఫతేహి, సంజయ్ దత్ నటించిన సర్సే నిన్న సెరగా సర్సే పాటపై తలెత్తిన వివాదం జాతీయ స్థాయికి చేరింది. ఈ పాటలోని అశ్లీల సాహిత్యం, అసభ్యకర దృశ్యాల పట్ల సామాజిక మాధ్యమాల్లో వ్యక్తమైన తీవ్ర నిరసనలను జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సిడబ్ల్యు) సుమోటోగా స్వీకరించింది. సృజనాత్మకత పేరుతో మహిళల హుందాతనాన్ని దెబ్బతీయడం సహించరానిదని కమిషన్ చైర్‌పర్సన్ విజయ రహత్కర్ స్పష్టం చేస్తూ.. చిత్ర బృందానికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పటికే ఈ వివాదాస్పద గీతాన్ని యూట్యూబ్ నుండి తొలగించినా.. ఈ వ్యవహారంలో బాధ్యులపై కఠిన చర్యలకు కమిషన్ ఉపక్రమించింది. ఈ కేసుకు సంబంధించి జరిగిన తొలి విచారణకు చిత్ర దర్శకుడు ప్రేమ్, రచయిత రకీబ్ ఆలం, నిర్మాతలు హాజరై, సమాజంపై ఈ పాట ప్రతికూల ప్రభావం చూపిందని ఒప్పుకుంటూ లిఖితపూర్వక క్షమాపణలు తెలిపారు. అయితే నటి నోరా ఫతేహి ఈ విచారణకు గైర్హాజరు కావడంపై కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమె తరఫున న్యాయవాది హాజరైనా లాయర్ ప్రాతినిధ్యాన్ని తిరస్కరిస్తూ ఏప్రిల్ 27న నోరా వ్యక్తిగతంగా కమిషన్ ముందుకు రావాలని తుది అవకాశం ఇచ్చింది. అలాగే నటుడు సంజయ్ దత్‌ను కూడా ఏప్రిల్ 8న ప్యానెల్ ముందు హాజరు కావాల్సిందిగా కమిషన్ ఆదేశించింది. కేవలం క్షమాపణలతో సరిపెట్టకుండా, ఈ వివాదం నేపథ్యంలో చిత్ర బృందానికి కమిషన్ కొన్ని కీలక బాధ్యతలను అప్ప గించింది. ఒక మూడు నెలల పాటు మహిళా సాధికారతకు సంబంధించి వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టి.. ఆ నివేదికను కమిషన్‌కు సమర్పించాలని ఆదేశించింది. సినిమాల్లో గ్లామర్ పేరుతో అశ్లీలతను ప్రోత్సహించే ధోరణిని అరికట్టడానికి, కళాకారులు సమాజం విషయంలో జవాబుదారీతనంతో వ్యవహరించేలా చూడటానికి మహిళా కమిషన్ తీసుకున్న ఈ నిర్ణయం పరిశ్రమలో ఒక బలమైన సంకేతాన్ని పంపింది.

# పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యత : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి




**విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రతి సోమవారం నిర్వహిస్తున్న 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో వస్తున్న అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్, వివిధ శాఖల అందిస్తున్న సేవలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ అర్జీ అందిన 24 గంటల్లోగా అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారు నితో నేరుగా మాట్లాడాలని, సమస్య పరిష్కార విధానం గురించి తెలియజేయాలని, సమస్య పరిష్కారం కాకపోతే అందుకు గల కారణాలను విపులంగా తెలియజేయాలన్నారు. తద్వారా అర్జీలు రీఓపెన్ కాకుండా నివారించవచ్చునని సూచించారు. అర్జీలకు సమాధానశీగా అసంపూర్ణ, సంబంధంలేని ఎండార్స్మెంట్ ఇచ్చే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విధులలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యల ఆదేశాలను తక్షణమే అమలు చేయాలని, జిల్లా యంత్రాంగం పై ప్రజలలో అసంతృప్తి లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై పర్యవేక్షణ చేయాలన్నారు. విధిగా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాలను తనిఖీ చేయాలని, సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా మరియు వారి విధులను సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో వచ్చే అర్జీలను నెల రోజుల్లోగా పరిష్కరించాలని, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి శాఖ ప్రజల సంతృప్తి స్థాయిలలో వెనుకబడిన అంశాలను గుర్తించి, ఆయా అంశాలలో మార్పులు తీసుకురావాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్, జిల్లా రెవెన్యూ అధికారి సి.హెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు హాజరైనారు.

# రహదారి భద్రతకై చర్యలు : ఎస్.ఐ యు.మహేష్




**బొండపల్లి, (గజపతినగరం), (రాజధాని వార్తలు):** జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ ఆదేశాలతో మండలంలోని బొండపల్లి, బిల్లలవలస గ్రామాలలో గల నాలుగు రోడ్ల కూడళ్ల వద్ద స్టాపర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని బొండపల్లి ఎస్సై యు.మహేష్ విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై యు.మహేష్ మాట్లాడుతూ ప్రమాదాల నియంత్రణకై ఆయా కూడలిల వద్ద స్టాపర్స్ మరియు టైర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. రెండు గ్రామాలలో "హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి", "మద్యం సేవించి వాహనాలు నడపరాదు" అనే "హెచ్చరిక" బోర్డులను ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాదాలను నియంత్రించే చర్యలను చేపట్టడం జరిగిందని ఎస్.ఐ యు.మహేష్ అన్నారు. ఈ రహదారి భద్రత కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఐదు పంచాయతీలపై తుమ్మల ప్రయత్నం అభినందనీయం

## - పార్లమెంట్‌లో బిల్లు పెట్టేలాగా ఎంపీలు కృషి చేయాలి : సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు




**భద్రాచలం, (రాజధాని వార్తలు):** భద్రాచలానికి ఆనుకుని ఉన్న ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలపాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు లేఖ రాయడం పార్లమెంట్లో పోరిక బలరామ నాయక్ వద్దిరాజు రవిచంద్ర పంచాయతీలపై ప్రస్తావించడం అభినందనీయమని తెలంగాణకు చెందిన మిగతా పార్లమెంట్ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకొని పార్లమెంటులో ఐదు గ్రామపంచాయతీలపై ఆర్డినెన్ తీసుకు వచ్చేలా కృషి చేయాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం స్థానిక చందర్రావు భవనంలో ఎర్రం శెట్టి వెంకట రామారావు అధ్యక్షతన జరిగిన సిపిఐఎం పట్టణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అమరావతికి చట్టబద్ధత తీసుకొస్తూ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టాన్ని సవరించిన కేంద్ర ప్రభుత్వం ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలిపే అంశం మాత్రం ప్రస్తావించకపోవడం దుర్మార్గమని అన్నారు. తెలంగాణలో ఎనిమిది మంది బిజెపి పార్లమెంటు సభ్యులు ఉన్న ఒక్కరు కూడా ఐదు గ్రామపంచాయతీలపై నోరు మెదపకపోవడం బిజెపి భద్రాచలంపై చూపిస్తున్న వివక్షతకు ప్రత్యక్ష నిదర్శనమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అమిత్ షాకి గతంలో సైతం పలుమార్లు ఐదు పంచాయతీలపై విన్నపించారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం నుండి సరైన స్పందన రాని నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొని అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని మచ్చ వెంకటేశ్వర్లు కోరారు. అదేవిధంగా పోలవరం నిర్మాణ బాధ్యత కేంద్ర ప్రభుత్వం చేతిలోనే ఉంది కాబట్టి బ్యాక్ వాటర్‌తో ముంపు గురయ్యే భద్రాచల పట్టణాన్ని సైతం రక్షించే బాధ్యత కేంద్రానిదేనని అన్నారు. గతంలో నీటిపారుదల శాఖ నిపుణులు సూచించిన ప్రకారం కరకట పునర్మాణ పనులను వెంటనే చేపట్టాలని మచ్చ డిమాండ్ చేశారు. కరకట్ట పనులు పునర్మించకుండా ఆలయ అభివృద్ధి చేసిన ప్రయోజనం ఏమిటని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు.

భద్రాచల అభివృద్ధికి ఐదు పంచాయతీలు రక్షణకు కరకట పునర్ నిర్మాణ పనులు రెండు కూడా బాధ్యత తీసుకోవాల్సింది బిజెపి అని ఆ విధంగా బిజెపిపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఐదు గ్రామపంచాయతీలపై సిపిఐఎం మొదటి నుండి దశల వారి ఉద్యమాలను నిర్వహిస్తుం దని భవిష్యత్తులో కూడా కలిసి వచ్చే అన్ని పక్షాలను కలుపుకొని కలుపుకొని పోరాటాలను ఉదృతం చేస్తామని మచ్చ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం గంగా పారెల్లి సంతోష్ కుమార్ బి సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు : మెజిస్ట్రేట్ ఏ.విజయ రాజ్ కుమార్




**బొండపల్లి, (గజపతినగరం), (రాజధాని వార్తలు):** మద్యం సేవించి వాహనాలు నడిపితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.విజయ రాజకుమార్ తెలియజేశారు. మండలంలోని బిల్లలవలస జంక్షన్ వద్ద సోమవారం నాడు రహదారి భద్రతపై చర్యలలో భాగంగా హెచ్చ రిక బోర్డులను ఏర్పాటు చేస్తున్న సమయంలో కెరటం గ్రామం నుంచి వస్తున్న ఒక ఆటోలో నిబంధనలను అతిక్రమించి 22 మంది పదవ తరగతి విద్యార్థులను ఆటో డ్రైవర్ తలే నారాయణ (45) (తండ్రి రాము) తీసుకు వెళుతుండగా ఆ ఆటోను ఆపడం జరిగిందని ఎస్.ఐ యు.మహేష్ విలేకరులకు తెలియజేశారు. అతనికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించగా ఆల్కహాల్ శాతం 312 గా నమోదయిందని ఎస్.ఐ యు.మహేష్ చెప్పారు. మద్యం సేవించిన వ్యక్తిని స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.విజయ రాజ్ కుమార్ ఎదుట హాజరు పరచడం జరిగిందని ఎస్.ఐ యు మహేష్ తెలియజేశారు. మద్యం సేవించిన వ్యక్తికి స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ విజయ రాజ్ కుమార్ 14 రోజుల రిమాండ్ ఇవ్వడం జరిగిందని ఎస్.ఐ యు.మహేష్ విలేకరులకు తెలియజేశారు.

# పీ.జి.ఆర్.ఎస్‌లో కలెక్టర్ మానవత్వం

**విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన పీజిఆర్ఎస్ కార్యక్రమంలో ఒక అభ్యర్థి సమస్యపై జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి స్పందించిన విధానం అందరి దృష్టిని ఆకర్షించింది. కొత్తవలస మండలం ఉత్తరాపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడైన సబ్బవరపు పోతురాజు తన సమస్యను తెలియజేయడానికి కలెక్టరేట్‌కు వచ్చారు. పోర్టికో వద్ద ఆయనను గమనించిన కలెక్టర్ నేరుగా ఆయన వద్దకు వెళ్లి దరఖాస్తును స్వీకరించారు. పోతురాజు తన సమస్యను వివరించగా, కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్యను త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. వారికి వీల్ చైర్ ఏర్పాటు చేయించి పిజిఆర్ఎస్ వేదిక వద్దకు పంపించారు. ప్రజల నుండి అందిన వినతులను స్వీకరించి, ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా పరిపాలన యంత్రాంగం కట్టుబడి ఉండాలని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేసారు.



# క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు: విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్.

**- జీవితాలను నాశనం చేసే బెట్టింగు యాప్‌ల జోలికి పోతే జైలే దిక్కని యువతకు పిలుపునిచ్చిన జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ - విస్తృతంగా తనిఖీలు చేయాలని, మొబైల్స్‌లో బెట్టింగు యాప్‌లను డిలీట్ చేయాలని, బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్**




**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఐ.పి.ఎల్. క్రికెట్ టోర్న మెంట్ సందర్భంగా క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని బెట్టింగు రాయుళ్ళును, ఆన్లైను, ఆఫ్ లైను బెట్టింగు ముఠాలను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఏప్రిల్ 6న తీవ్రంగా హెచ్చరించారు. బెట్టింగులకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకుంటున్న యువతను సన్మార్గంలో పెట్టేందుకు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని, మొబైల్ ఫోన్లలో బెట్టింగు యాప్‌లు నిక్షిప్తమై ఉంటే వాటిని తొలగించి, యువతకు కౌన్సిలింగు నిర్వహించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ ఐపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా యువత క్రికెట్ బెట్టింగులకు పాల్పడి పెద్ద మొత్తంలో డబ్బులు నష్టపోవడంతో పాటు, వారి చదువులను నిర్లక్ష్యం చేస్తూ విలువైన సమయాన్ని కోల్పోతూ, యువత లక్ష్యాలకు దూరమవుతున్నారన్నారు. క్రికెట్ బెట్టింగులను నియంత్రించేందుకు పోలీసు అధికారులు తమ స్టేషను పరిధిలోని లాడ్జిలు, హాస్టల్స్, విద్యార్థులు, యువత ఎక్కువగా గుమిగూడే కళాశాలలు, శివారు ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. తనిఖీలు సమయంలో యువత మొబైల్ ఫోన్లను తనిఖీ చేయాలని, మొబైల్స్ ఫోన్లలో బెట్టింగు యాప్స్ నిక్షిప్తమై ఉంటే వాటిని తొలగించాలన్నారు. బెట్టింగులకు పాల్పడడం వలన కలిగే అనర్ధాలను యువతకు వివరించాలన్నారు. బెట్టింగులకు పాల్పడటం వలన ఆర్ధికంగా నష్టపోవడమే కాకుండా విద్యాభ్యానం దెబ్బతింటుందన్న విషయం పట్ల యువతకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే అత్యాశతో యువత బెట్టింగు వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటూ, డబ్బులను తిరిగి పొందేందుకు అనధికార లోన్ యాప్‌లను ఆశ్రయిస్తున్నారన్నారు. లోన్ యాప్ ద్వారా రుణాలు తీసుకొని, వాటిని తిరిగి చెల్లించలేక మానసిక ఒత్తిడికి గురవుతూ, దురదృష్టవసాత్తు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు మరియు అధ్యాపకుల సూచనలు పాటిస్తూ చదువుపై దృష్టి సారించాలని సూచించారు. మంచి లక్ష్యాలతో ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. ఆన్ లైను క్రికెట్ బెట్టింగు యాప్ తో డబ్బులు సంపాదించడం సాధ్యం కాదని, యాప్ తయారీదార్లు డబ్బులు సంపాదించాలనే లక్ష్యంతోనే యాప్‌లను రూపొందించి, యువతను ఆకర్షిస్తారన్నారు. క్రికెట్ బెట్టింగులకు పాల్పడి, పోలీసులకు పట్టుబడి, పోలీసు స్టేషన్లులో కేసులు నమోదైతే, ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అవకాశం ఉండదన్న వాస్తవాన్ని యువత గుర్తించాలన్నారు. కావున, జీవితాలను నాశనం చేసే ఆన్ లైను/ఆఫ్ లైను బెట్టింగుల జోలికి పోవద్దని ప్రజలకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ పిలుపునిచ్చారు. జిల్లాలో క్రికెట్ బెట్టింగును తీవ్రమైన నేరంగా పరిగణించి, నిఘా వ్యవస్థను బలోపేతం చేసి, సమాచారం సేకరించి, ఆకస్మిక దాడులు నిర్వహించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.

అవసరమైతే సిసి కెమెరాల ఫుటేజ్‌లను పరిశీలించాలని, డ్రోన్స్ మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇందుకోసం విరివిగా వినియోగించాలన్నారు. క్రికెట్ బెట్టింగులకు సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే డయల్ 100/112 లేదా స్థానిక పోలీసు అధికారులకు అందించాలని ప్రజలను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ కోరారు.

# మన్యం జిల్లాలో 'కన్స్యూమర్ క్లినిక్' ఒక ఆదర్శవంతమైన అడుగు

**- రాష్ట్రంలోనే ప్రథమం..కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి వినూత్న ఆలోచనతో సాకారం - వినియోగదారుడికి అండగా నిలిచే 'న్యాయ కవచం**




**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** పరిపాలనలో మానవీయ కోణాన్ని ఆవిష్కరిస్తూ, సామాన్య పౌరుడి హక్కులకు భరోసా కల్పించడంలో పార్వతీపురం మన్యం జిల్లా రాష్ట్రానికే దిక్సూచిగా నిలిచింది. ఒక వస్తువును కొనుగోలు చేసినా లేదా ఒక సేవను పొందినా, అందులో మోసపోయిన సామాన్యుడికి తక్షణమే న్యాయం అందించాలనే గొప్ప సంకల్పంతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారిగా పార్వతీపురం మన్యం జిల్లాలో 'కన్స్యూమర్ క్లినిక్' ఏర్పాటు చేయబడింది. సోమవారం జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ హాల్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి ..ఈ వినూత్న కేంద్రాన్ని ప్రారంభించి, జిల్లా ప్రజల హక్కుల పరిరక్షణలో ఒక నూతన అధ్యాయాన్ని ప్రారంభించారు.

**కలెక్టర్ దూరదృష్టి.. సామాన్యుడికి రక్షణ**

సాధారణంగా వినియోగదారుల సమస్యలు అంటే సంక్లిష్టమైన చట్టాలు, కోర్టుల చుట్టూ తిరగడం అనే భయం ప్రజల్లో ఉంటుంది. అయితే, ఆ అపోహను తొలగించి, బాధితులకు ప్రభుత్వమే అండగా ఉండాలనేది కలెక్టర్ డాక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి ప్రధాన ఉద్దేశ్యం. ఆయన వ్యక్తిగత చొరవ మరియు ప్రత్యేక ఆసక్తితో రూపుదిద్దుకున్న ఈ 'కన్స్యూమర్ క్లినిక్', రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు కూడా ఒక రోల్ మోడల్‌గా నిలవబోతోంది. "వినియోగదారుల హక్కుల పరిరక్షణ మరియు వారిలో చైతన్యం కల్పించడమే మా లక్ష్యం" అని కలెక్టర్ ఈ సందర్భంగా ప్రకటించడం, జిల్లా వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది ప్రజలకు కొండంత ధైర్యాన్ని ఇచ్చింది. మండల స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు పటిష్టమైన నెట్‌వర్క్ ఈ క్లినిక్ కేవలం జిల్లా కేంద్రానికే పరిమితం కాకుండా, ప్రతి మండలం మరియు గ్రామ స్థాయి వరకు విస్తరించనుంది. కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేసి, వాటిని మరింత బలోపేతం చేయనున్నారు. నకిలీ వస్తువులు, నాణ్యత లేని సేవలు, మరియు అధిక ధరల బారిన పడి నష్టపోయిన వినియోగదారులకు ఈ క్లినిక్ ఒక పరిష్కార వేదికగా మారుతుంది. క్లిష్టమైన సమస్యలు ఎదురైనప్పుడు, బాధితులకు అవసరమైన న్యాయ సలహాలు అందించడంతో పాటు, వారి తరపున వినియోగదారుల ఫోరమ్‌లో పోరాడేందుకు కూడా ఈ క్లినిక్ అండగా నిలుస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, వినియోగదారుల చట్టాల పట్ల అవగాహన పెంచుకోవడం ద్వారానే మోసాలను అరికట్టగలమని పేర్కొన్నారు. డి.సి.ఐ.సి ఇంచార్జ్ పి.నాగమణి మాట్లాడుతూ, ప్రభుత్వ యంత్రాంగం ఇంతటి గొప్ప సేవలను ప్రజల వద్దకే తీసుకువచ్చిందని, దీనిని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ చారిత్రాత్మక ప్రారంభోత్సవంలో జనరల్ సెక్రెటరీ దీప్తి, వైస్ చైర్మన్ టి.జోగారావు, జాయింట్ సెక్రెటరీ ఆర్.ఊర్మిళ, సభ్యులు కే.గౌరమ్మ, శ్రీహరి, టీ.ప్రభాకర్ రావు, వి.రంగారావు మరియు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సంక్షేమానికి అండగా సేవా కార్యక్రమాల్లో ఆదర్శంగా గంట్ల శ్రీనుబాబు




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** సమాజ సేవ అనేది చాలా మందికి మాటల్లోనే పరిమితమైపోతుంది. కానీ ఆ మాట లను కార్యరూపంలో చూపిస్తూ, నిశ్శబ్దంగా సేవలను కొనసా గిస్తూ, జర్నలిస్టుల సంక్షేమానికి అండగా నిలుస్తున్న సేవామూర్తిగా గంట్ల శ్రీనుబాబు ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. జాతీయ జర్నలిస్టు సంఘం కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన, వివిధ సేవా సంస్థలకు గౌరవ అధ్యక్షుడిగా, పలు ఆల యాల అభివృద్ధికి మార్గదర్శిగా కొనసాగుతూ సమాజానికి విశిష్ట సేవలు అందిస్తున్నారు. పేరు, ప్రఖ్యాతి కోసం కాకుండా సేవే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఆయన, నిజమైన మానవ త్వానికి ప్రతిరూపంగా నిలుస్తున్నారు. జర్నలిస్టుల సంక్షేమం విషయంలో ఎప్పుడూ ముందుండే శ్రీనుబాబు, అనారోగ్యంతో బాధపడుతున్న పాత్రికేయులకు ఆర్థిక సహాయం అందించడం, వారి కుటుంబాలకు అండగా నిలవడం, ముఖ్యంగా జర్నలిస్టుల పిల్లల విద్యాభ్యాసానికి తోడ్పాటు అందించడం వంటి సేవలతో ఎన్నో కుటుంబాలకు ధైర్యం నింపుతున్నారు. అవసరమైన సమ యంలో తక్షణ సహాయం అందిస్తూ, ఒక అన్నలా, ఒక కుటుంబ సభ్యుడిలా నిలుస్తున్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ జర్నలిస్టులు, ఆరోగ్యం బాగోలేక రమేష్, సతీష్‌లకు వెంటనే ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటారు. అలాగే, కేవల ముగ్గురు జర్నలిస్టుల పిల్లలకు పదివేల రూపాయలు చొప్పున సహాయం చేసి వారి భవిష్యత్తుకు బాటలు వేసారు. అత్యంత హృదయాన్ని తాకిన ఘటనలో, ఏ సిటీ ఛానల్ బ్యూరో చీఫ్ ప్రమాదంలో గాయపడినట్లు సోషల్ మీడియాలో సమాచారం అందుకున్న వెంటనే, ఎటువంటి అభ్యర్థన లేకుండానే కేవలం ఒక్క నిమిషం వ్యవధిలో రూ.20,000 ఆర్థిక సాయం పంపించడం ఆయన ఔదార్యానికి నిదర్శనం. "ఎవరూ సంకోచించకండి...అవసరం ఉంటే వెంటనే చెప్పండి" అంటూ ఇచ్చిన భరోసా ఆయన మనసు ఎంత పెద్దదో తెలియజేస్తుంది. అంతేకాకుండా అన్నదాన కార్యక్రమాలకు సహకారం, ముస్లిం సోదరులకు "తోఫా" కార్యక్రమాల ద్వారా చేయూత, పేద విద్యార్థులకు విద్యా సహాయం వంటి అనేక సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు అండగా నిలిచి, దినకార్యాల వరకు బాధ్యత తీసుకోవడం ఆయనలోని మానవత్వాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ రోజుల్లో సొంత బంధువులే పట్టించుకోని పరిస్థితులు ఉన్నప్పటికీ, వ్యక్తిగత నిధులతో ఎన్నో కుటుంబాలకు అండగా నిలుస్తూ, సేవకు నూతన అర్థాన్ని ఇచ్చిన వ్యక్తిగా శ్రీనుబాబు నిలుస్తున్నారు. నిశ్శబ్దంగా సేవ చేస్తూ వేలాది మంది అభిమానాన్ని సంపాదించుకున్న గంట్ల శ్రీనుబాబు వంటి వ్యక్తి జర్నలిస్టు సమాజానికి ఉండటం గర్వకారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఆయన సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని, ఇంకా ఎంతో మందికి ఆదర్శంగా నిలవాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు. "సేవే ధ్యేయంగా మానవత్వమే మార్గంగా" – ఇదే గంట్ల శ్రీనుబాబు జీవన సూత్రం.

# వేట్లపాలెం ప్రమాదంపై జాతీయ విపత్తుల నిర్వహణ బృందం పరిశీలన






**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మండలం, వేట్లపాలెంలో ఫిబ్రవరి 28న శ్రీ సూర్య ఫైర్ వర్క్స్ బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన భారీ విస్ఫోటనం సంఘటనపై "పోస్ట్ ఇన్సిడెంట్ అనాలసిస్" నిర్వహించేందుకు "జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ" నుండి విచ్చేసిన ఇరువురు సభ్యుల బృందం ఈ నెల 6, 7 తేదీలలో జిల్లాలో పర్యటించనుంది. ఇందులో భాగంగా సీనియర్ శాస్త్రవేతలు ఎన్డిఎంఎ నుండి డా.వినోద్ కుమార్, నేషనల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ నుండి డా.హేమంత్ భర్వానిలతో కూడిన ఈ బృందం సోమవారం కలెక్టరేట్ కోర్టు హాలులో విపత్తు నిర్వహణలో పాల్గొన్న ప్రభుత్వ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించింది. వేట్లపాలెం ఫైర్ వర్క్స్ దుర్ఘటనకు దారి తీసిన కారణాలను విశ్లేషించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చేపట్టవలసిన శాస్త్రీయమైన నివారణ కార్యాచరణను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచిస్తామని బృందం ఈ సందర్భంగా తెలియజేసింది. ఈ ఫైర్ వర్క్ దుర్ఘటన పూర్వాపరాలను, బాణాసంచా యూనిట్ నిర్వహణకు జారీ చేసిన అనుమతులు, యూనిట్ నిర్వహణపై ప్రభుత్వ శాఖలు జరిపిన షెడ్యూల్డ్, ఆకస్మిక తనిఖీలు, యూనిట్‌లో పాటించిన విపత్తు నివారణ జాగ్రత్తలు, సంఘటనకు దారితీసిన పరిస్థితులు, సంఘటన అనంతరం వివిధ శాఖలు చేపట్టిన రక్షణ, వైద్య, సహాయక చర్యలు తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. అలాగే విపత్తు జరిగిన వెంటనే పరిసర ప్రాంతంలో సేకరించిన గాలి, నీరు, నేల శాంపిళ్ల విశ్లేషణ నివేదికలను అందజేయాలని పర్యావరణ శాఖను కోరారు. సంఘటన కారణంగా జరిగిన 28 మరణాలకు సంబంధించిన పోస్ట్ మార్టమ్, ఫోరెన్సిక్ నివేదికలను వైద్య ఆరోగ్య శాఖ నుండి కోరారు. ఫైర్, పోలీస్, రెవ్యూ శాఖలు విపత్తు జరిగిన వెంటనే చేపట్టిన రక్షణ సహాయక చర్యలను బృందం అడిగి తెలుసుకుంది. పారిశ్రామిక, కార్మిక చట్టాలు ఫైర్ వర్క్స్ యూనిట్‌లో అమలైన తీరు, సదరు శాఖలు చేపట్టిన ఎన్ఫోర్స్ మెంట్ చర్యలు సమీక్షించింది.

ఈ సంఘటనలో తక్షణం స్పం దించి ఆయా శాఖలు చేపట్టిన విపత్తు నిర్వహణ చర్యలను ఎన్డీఎం ఏ బృందం పత్యేకంగా అభినందించింది. జరిగిన ప్రాణ నష్టం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ ఇటువంటి సంఘటనలు పున రావృతం కాకుండా విపత్తు నిర్వహణ శాఖలన్నీ మరింత అప్రమ త్తతో సమిష్టిగా కృషి చేద్దామన్నారు. అనంతరం ఎన్డీఎంఏ బృం దం, జిల్లా అధికారులతో కలిసి వేట్లపాలెం గ్రామంలోని సం ఘటనా స్థలాన్ని సందర్శించి నిశితంగా పరిశీ లించారు. తదుపరి బృందం మరల కలెక్టరేట్‌కు చేరుకుని పరిశీలించిన అంశాల ఆధారంగా మరో మారు అధికారులతో సమీక్ష నిర్వహించింది. ఈ కార్యక్రమాలలో నోడల్ అధికారి, బిసి కార్పొరేషన్ ఈడి ఏ.శ్రీనివాసరావు, పెద్దాపురం ఆర్డిఓ ఎన్ శ్రీధర్, కాకినాడ ఆర్డిఓ ఎస్.మల్లిబాబు, ఎస్బి డిఎస్పి సత్యన్నారాయణ, జిల్లా ఫైర్ ఆఫీసర్ సుబ్బారావు, డిఎంహెచ్ఓ డా.జె నర్సింహనాయక్, కార్మిక శాఖ డిసి బుల్లిరాణి, ఇన్స్ పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ జివివిఎస్ నారాయణ, డివిజనల్ పంచాయితీ అధికారి పెద్దాపురం బాలామణి, జిజిహెచ్, పర్యావరణ బోర్డు అధికారులు పాల్గొన్నారు.

# గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో తడిసి ముద్దయిన మొక్కజొన్న పంట...రైతు విలవిల



**పాచిపెంట, (రాజధాని వార్తలు):** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మొక్కజొన్న పంట తడిసిపోవడంతో గగ్గోలు పెడుతున్న రైతాంగం. అత్యధిక శాతం మొక్కజొన్న పంటపై ఆధారపడిన రైతు. మొక్కజొన్న పంట కోతకి వచ్చే టైంలో గాలి వర్షాలు పడటంతో పంట నేలపాలు. అయినా రైతు ఆశ చావలేదు. మాకు ఈ క్రాప్ ఉంది ప్రభుత్వం మద్దతు ధర వస్తుందిలే అనే ధీమా. కొనుగోలు కేంద్రాలకు అమ్ముకోవచ్చులే అనే ధీమాతో రైతు ఉన్నాడు. కానీ కొనుగోలు కేంద్రాలు ఓపెన్ అయ్యే టైంకి రైతు దగ్గర నుంచి దళారులు దగ్గరకు పంట చేరిపోతుంది. అప్పుడు కొనుగోలు కేంద్రాలు ఎవరికోసం ఓపెన్ చేస్తున్నట్టు ప్రభుత్వాలు, అధికారులే చెప్పాలి. రైతు పంట దాచుకోవడానికి గిడ్డంగులు లేక దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు మాట. 15 రోజులు క్రిందట పడిన అకాల వర్షాలకు నేలకొరిగిన మొక్కజొన్న పంటను చూడటానికి వచ్చిన అధికారులు ఈ పంట నష్టపరిహారం రాదు అని తేల్చడంతో రైతు నిరాశకు గురయ్యారు. అయినా ఆశని చంపుకోలేక కొనుగోలు కేంద్రాలు పంటను కొంటాయిలే అనే ధీమాతో బ్రతుకుతున్న రైతుకు ఈరోజు వరకు కొనుగోలు కేంద్రంలో ఓపెన్ చేయకపోవడంతో నిరాశ మిగిలింది. పంట చేతికొచ్చే టైంలో ఇప్పుడు కురిసే అకాల వర్షాలతో మొక్కజొన్న పంట తడిసి ముద్దవుతుంది. ప్రభుత్వం గిట్టుబాటు ధర నిర్ణయించినప్పటికీ కూడా కొనుగోలు కేంద్రాలు ఓపెన్ చేయకపోవడంతో రైతులను దళారుల చేతిలో బందీలుగా మిగిలారు. రైతులకు గిట్టుబాటు ధర లభించక విలవిలలాడుతున్న రైతులు. దీనిపై స్పందించని అధికారులు. మొక్కజొన్నకి గిట్టుబాటు ధర నిర్ణయించిన ప్రభుత్వాలు కొనుగోలు కేంద్రాలు ఓపెన్ చేయడంలో జాప్యం చేయడము వల్ల రైతుకి ఈ దుస్థితి పట్టిందని రైతులు మాట. ప్రభుత్వం మొక్కజొన్న కింటా గిట్టుబాటు ధరను 2,400/రూపాయలను నిర్ణయించగా కొనుగోలు కేంద్రాలు ఓపెన్ చేయకపోవడం వల్ల మధ్యవర్తులు 1700 రూపాయలను చెల్లిస్తున్న వైనం. ఈ వర్షాలతో ముద్దాయిన పంటను ఏరేటికీ కొంటారో అని గోల పెడుతున్న రైతు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కొనుగోలు కేంద్రాలు ఓపెన్ చేయడానికి అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్న రైతులు.

# పిల్లలతో భిక్షాటన నేరం

**- చైల్డ్ ప్రొడక్షన్ జిల్లా ఇంచార్జ్ విజయ**




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** పిల్లలతో భిక్షాటన చేయించడం నేరమని, అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని చైల్డ్ ప్రొడక్షన్ జిల్లా ఇంచార్జ్ విజయ అన్నారు. భిక్షాటన చేస్తున్న పిల్లలను, వీధి బాలలను, బాల కార్మికులను గుర్తించడంలో భాగంగా ప్రజా చైతన్య కార్యక్రమాన్ని సామర్లకోట పట్టణంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా చైల్డ్ ప్రొడక్షన్ అధికారి విజయ మాట్లాడుతూ పిల్లలతో బిక్షటన చేస్తే శిక్షార్హులని, బాలలకు చదువే ముద్దు అని, యాచించకుండా పిల్లలు చదువుకొనేలా ప్రోత్సహించాలన్నారు. బిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి హోంకి తరలించి, పాఠశాలలో విద్యా బుద్దులు అందించేలా చర్యలు తీసుకుంటామని విజయ అన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ లైన్, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొం టున్నట్టు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్, పట్టణ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్, గౌరవధ్యక్షులు అడబాల కుమారస్వామి, భీమేశ్వరాలయ చైర్మన్ కంటే జగదీష్ మోహన్, మాజీ కౌన్సిలర్ బలుసు వాసు, చైల్డ్ ప్రొడక్షన్ యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# నీటి భద్రత, సాగునీటి సంఘాల బాధ్యతపై ఎమ్మెల్యే రాజప్ప సమీక్ష, సూచనలు




**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** నీటి భద్రత, సాగునీటి సంఘాల బాధ్యత తదితర అంశాలపై నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం ఎమ్మెల్యే రాజప్ప సోమవారం పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయం నందు సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత వేసవిని దృష్టిలో ఉంచుకుని చెరువులు, పంట కాలువలలో పూడిక తీయించి, నీటిని సమృద్ధిగా నిల్వ చేసుకోవాలని చెరువులు, పంట కోడెలు పూడిక తీయించుటకు ఇంజనీరింగ్ అధికారులు అంచనాలు తయారుచేసి, వేసవిలో పనులు పూర్తి వేయాల్సిందిగా ఎమ్మెల్యే రాజప్ప ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం నియోజకవర్గ నీటి సంఘం డిని వెదుళ్ళ రాజశేఖర్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, టిడిపి కాకినాడ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్, మండల పార్టీ అధ్యక్షులు మెయిళ్ళ కృష్ణమూర్తి, రంధి సత్యనారాయణ, పెద్దాపురం మార్కెట్ కమిటి అధ్యక్షులు నూనె మంగాలక్ష్మీ రామారావు, ఎంపిడిఓలు కె. వి. సూర్యనారాయణ, పామ మహేశ్వరి, తహశీల్దార్ సిహెచ్. వెంకటలక్ష్మి, ఇరిగేషన్ డిఇ, ఏఇలు, వ్యవసాయాధికారి, హార్టి కల్చర్ అధికారులు పాల్గొన్నారు.

## RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఐన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పోట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# రూ. 38.98 కోట్లతో అమృత్ 2.0 పథకం

## - త్వరలో రిజర్వాయర్ నుంచి నేరుగా త్రాగునీటి పైప్ లైను పనులు - టెండర్లు పూర్తయినట్టు ఎమ్మెల్యే వెల్లడి



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** అమృత్ 2.0 పథకం ద్వారా ఏలేశ్వరంలోని ఏలేరు ప్రాజెక్టు నుండి ప్రత్యేక పైపులైను ద్వారా శుద్ధిచేసిన త్రాగు నీరు సామర్లకోట పట్టణ ప్రజలకు అందించే రీతిగా రూ. 38.98 కోట్లతో చేపట్టే పనులకు టెండర్లు ఖరారు అయినట్టు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప వెల్లడించారు. ఈ ప్రాజెక్టు పనుల విషయమై సోమవారం స్థానిక మున్సిపాలిటీలో ఆయన మున్సిపల్ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి హైదరాబాద్‌కు చెందిన "సివేట్ ప్రాజెక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్"కు రాష్ట్ర ప్రభుత్వం టెండర్ ఖరారు చేసి, వర్క్ ఆర్డర్ అందించినట్టు తెలిపారు. ఏలేరు రిజర్వాయర్‌ను ప్రధాన జల వనరుగా పరిగణించి దాని సమీపంలో 32 మెగా లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను నిర్మించడం జరుగుతుందన్నారు. దాని ద్వారా శుద్ధి చేసిన త్రాగునీటిని సామర్లకోట, పెద్దాపురం, పిఠాపురం, ఏలేశ్వరం మున్సిపాలిటీలతో పాటు గొల్లప్రోలు నగర పంచాయతీకి త్రాగునీరు అందించనున్నట్టు చెప్పారు. దానికిగాను సామర్లకోట మున్సిపాలిటీలో 600 ఎంఎండియా వ్యాసంతో సుమారు పది కిలోమీటర్ల పరిధిలో క్లియర్ పైపులైను ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. అలాగే 500 కిలో లీటర్ల సామర్థ్యంతో ఇఎల్ఎస్ఆర్ స్టోరేజీ ట్యాంకును, 60 కిలో లీటర్ల సామార్థ్యంతో పంపు హౌస్‌లో ఒక సంపును, ఇంకా సుమారు 40 కిలో మీటర్ల పరిధిలో డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్‌తో 3800 గృహ నీటి కనెక్షన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 10 సంవత్సరాల నిర్వహణ బాధ్యత లతో హైదరాబాద్ సివెట్ ప్రాజెక్టుకు రూ 38.98 కోట్లతో పనులకు ఒప్పందం జరిగినట్టు వివరించారు. ప్రతి వార్డులో క్షేత్రస్థాయి పరిశీలనలు జరిపి, డిజైన్ ఆమోదాల కోసం ఏరియా అసోసియేట్స్ ను, రాజమండ్రి పబ్లిక్ ఏ హెల్త్ సూపరింటెండెంట్ కార్యాలయానికి ఉత్తర్వులు సమర్పించినట్లు చెప్పా రు. డిజైన్ ఆమోదం పూర్తయిన తర్వాత త్వరలోనే ఆ పనులకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టనున్నట్టు ఎమ్మెల్యే చినరాజప్ప వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ శ్రీవిద్య, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, నిమ్మకాయల కిరణ్ కుమార్, బలుసు వాసు, మలిరెడ్డి దుర్గాప్రసాద్, వల్లూరి దొరబాబు, గోలి వెంకట అప్పారావు చౌదరి, ఎండి సైపుల్లా, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేచే చలివేంద్రం ప్రారంభం



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** పంచారామ క్షేత్రం అయిన సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వర స్వామి ఆలయం వద్ద మజ్జిగ, మంచినీటి చలివేంద్రాన్ని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప సోమవారం ప్రారంభించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి బళ్ళ నీలకంఠం, ధర్మకర్తల మండలి చైర్మన్ కంటే జగదీష్ మోహన్ ఆధ్వర్యంలో యాత్రికులు, భక్తుల కోసం మజ్జిగ, మంచినీటి చలిమేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా వేసవిలో చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు ఈవో నీలకంఠం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్, ఆలయ చైర్మన్ కంటే జగదీశ్ మోహన్, నాయకులు అడబాల కుమార స్వామి, బడుగు శ్రీకాంత్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, చల్లా బుజ్జి, ఆలయ ధర్మకర్తలు పడాల వీరబాబు, గోల్తి సత్యనారాయణ, చీమల కొండ వీరభద్ర ప్రసాద్, కంచర్ల సుష్మ మోహిని, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ముదివర్తి బాధితుడిని పరామర్శించిన ఏపీ నూర్ బాషా, ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ అల్తాఫ్





**విడవలూరు, (రాజధాని వార్తలు):** విడవలూరు మండలం ముదివర్తి గ్రామంలో జరిగిన శ్రీరామనవమి వేడుకలలో భాగంగా రథోత్సవం సమయంలో జరిగిన ఆపశృతి ఘటనలో రథం తగిలి విద్యుత్ స్తంభం మీద పడటంతో పలువురికి గాయాలు అయిన సంగతి తెలిసిందే. వారిలో షేక్ సలీంకు తీవ్ర గాయాలయ్యాయి. నెల్లూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడిని ఏపీ నూర్ బాషా ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ అల్తాప్ ఆదివారం పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌లను కోరారు. తీవ్రంగా దెబ్బతిన్న సలీం వెన్నుపూస శస్త్ర చికిత్స నిర్వహించడం జరిగింది. తాను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి పరిస్థితిని ఫోన్‌లో వివరించినట్లు చెప్పారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి బాధితుడికి అండగా ఉంటామని భరోసా ఇవ్వడంపై తాను ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాక డైరెక్టర్ పిలుపు మేరకు కార్పొరేషన్ డైరెక్టర్లు, పలుకుల సంఘాల నాయకులు మరియు సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సలీంకు కొంత మేర ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. చికిత్స పూర్తిగా జరిగి కోరుకునే క్రమంలో సలీంకు అండగా ఉంటామని కార్పొరేషన్ డైరెక్టర్ అల్తాఫ్ మనోధైర్యంను సలీంకు చెప్పారు.

# అల్లూరులో 9న విజె రావు డాక్యుమెంటేషన్ కార్యాలయం ప్రారంభం

## - బాషా యూత్ ఫౌండేషన్ చైర్మెన్ వనమాల జనార్ధన్ రావు

**అల్లూరు /విడవలూరు, (రాజధాని వార్తలు):** పలు రకాల ఆస్తులకు చెందిన డాక్యుమెంటేషన్ పత్రాలను సరసమైన ధరలకు తయారు చేసి ఇవ్వడానికి ఏప్రిల్ 9న అల్లూరు సబ్ రిజిస్టార్ కార్యాలయం ఎదుట వి జె రావు కార్యాలయంను నూతనంగా ప్రారంభం చేయనున్నట్లు బాషా యూత్ ఫౌండేషన్ చైర్మెన్ వనమాల జనార్ధన్‌రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ హక్కుదారులకు రుణాలకు అర్హులు అయిన వారికీ సకాలములో పలు బ్యాంకుల నుండి రుణ సదుపాయాలు ఏర్పాటు సకాలంలోనే మంజూరు చేయిస్తామని వనమాల అన్నారు. అల్లూరులో నూతనంగా ప్రారంభం చేసే కార్యాలయంకు ముఖ్య అతిధులు విచ్చేయుచున్నట్లు తెలిపారు. కాబట్టి కార్యాలయం ప్రారంభంకు అందరూ విచ్చేసి జయప్రదం చెయ్యాలని కోరారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan